ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
మంగళవారం 21-07-2026 పేజీలు : 16

నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

# రాజీనామా చేయాలి

**ప్రధాని మోదీ మౌనం వీడాలి**

**బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 20 : శాంతియుత పార్లమెంట్ మార్చ్ చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జీ నీ తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై న్యాయం కోరుతూ శాంతియుతంగా పార్లమెంట్ వైపు మార్చ్ నిర్వహించిన విద్యార్థులు, యువజన సంఘాలపై పోలీసులు లాఠీచార్జీ చేయడం అత్యంత దురదృష్టకరం, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు



సంబంధించిన న్యాయమైన డిమాండ్లతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, వారి గొంతును అణిచివేయడానికి బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రశ్నించిన వారిపై లాఠీలు ఎత్తడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రతిబింబిస్తోందని విమర్శించారు. నీట్

9 పేజీలో...

ముందస్తు సమాచారం లేకుండా షాప్ల ముందు రేకుల షెడ్యూల తొలగింపు చర్యలపై వ్యాపారుల

# తీవ్ర అసంతృప్తి

2 పేజీలో...




16 పేజీలో...



# గంజాయి ముఠాల ఆగడాలతో భయగుప్పెట్లో సంజయ్‌పురి కాలనీ..!

3 పేజీలో...

# హత్య చేసి ఆనవాళ్లు చెరిపే యత్నం...

**- నిందితుడికి యావజ్జీవం**

**-జీడిమెట్ల పోలీసుల పకడ్బందీ దర్యాప్తుకు న్యాయస్థానం ప్రశంసనీయ ముద్ర**

**-302, 436, 201 ఐపీసీ సెక్షన్ల కింద నిందితుడు భునేశ్వర్ సింగ్ దోషిగా నిర్ధారణ**

**-మెడ్చల్--XX అదనపు జిల్లా డ సెషన్స్ కోర్టు సంచలన తీర్పు**

**-హత్య అనంతరం నిప్పంటించి ఆధారాలు చెరిపివేయాలన్న కుట్ర బట్టబయలు**

**-దర్యాప్తు అధికారులు--ప్రాసిక్యూషన్ సమన్వయంతో బాధిత కుటుంబానికి న్యాయం**

**-నేరస్తులకు కఠిన హెచ్చరికగా నిలిచిన కోర్టు తీర్పు**

జీడిమెట్ల, జులై 20 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగేళ్ల క్రితం నమోదైన సంచలన హత్య కేసులో మెడ్చల్--XX అదనపు జిల్లా డ సెషన్స్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పి.ఎస్. జీడిమెట్ల క్రైమ్ నెం.613/2022, ఐపీసీ సెక్షన్లు 302, 436, 201 కింద నమోదైన కేసు (ఎస్.సి. నెం.297/2023)లో నిందితుడు

7 పేజీలో...

ప్రజా సమస్యలపై కమిషనర్ సృజన

# ఐఏఎస్ క్షేత్రస్థాయి తనిఖీ



5 పేజీలో...

**కొంపల్లిలో 'ప్రతిరోజు ఒక వార్డ్' కార్యక్రమంలో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం**

**-ఎన్‌సీఎల్ కాలనీ, నోబుల్ ఎన్‌క్లేవ్‌లో పర్యటించిన కమిషనర్**

**-డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై సమీక్ష**

**-ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేసిన జెమ్మి దేవేందర్**

**-ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజలు, కాలనీ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు**

కొంపల్లి, జులై 20 (విజన్ ఆంధ్ర) ; సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన "ప్రతిరోజు ఒక వార్డ్" కార్యక్రమంలో భాగంగా కమిషనర్ సృజన ఐఏఎస్ సోమవారం కొంపల్లి డివిజన్ పరిధిలోని ఎన్‌సీఎల్ కాలనీ మరియు నోబుల్ ఎన్‌క్లేవ్ ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిశీలించారు.



ముందస్తు సమాచారం లేకుండా షాప్ల ముందు రేకుల షెడ్యూల తొలగింపు చర్యలపై వ్యాపారుల

# తీవ్ర అసంతృప్తి

**పరకాలను అభివృద్ధి చేయడమంటే ప్రజలను ఆగం చేయడమా?**

**-- ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండె వెంకటేశ్వర్లు.**

(పరకాల విజన్ ఆంధ్ర జూన్ 20) : పరకాల: పరకాల పట్టణంలో మున్సిపాలిటీ అధికారులు చేపడుతున్న షాపుల ముందు రేకుల షెడ్ల తొలగింపు చర్యలపై వ్యాపారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణ అభివృద్ధి పేరుతో చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదని పరకాల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండె వెంకటేశ్వర్లు అన్నారు.

షాపుల ముందు ఎంత మేరకు షెడ్లు ఏర్పాటు చేసుకోవచ్చో ముందుగానే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, వ్యాపారులకు తగిన గడువు ఇవ్వాల్సిందని ఆయన సూచించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పోలీసుల సమక్షంలో షెడ్లను తొలగించడం వల్ల చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

ప్రొక్లెయిన్‌లతో దుకాణాల ముందు ఉన్న సిమెంట్ కాంక్రీట్ నిర్మాణాలను తొలగించి, మట్టిని బయటకు తరలిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని పేర్కొంటూ, ఆ మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారు? అక్కడ చేపట్టబోయే అభివృద్ధి పనులు ఏమిటి? అనే అంశాలపై మున్సిపాలిటీ ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇప్పటికే వ్యాపారాలు మందగించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్న వ్యాపారులకు మున్సిపాలిటీ చర్యలు మరింత భారంగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తవ్విన గుంతలను ఎప్పుడు పూడుస్తారు, ఆ ప్రాంతంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.

పట్టణ అభివృద్ధి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, వ్యాపారుల జీవనోపాధికి భంగం కలగకుండా మున్సిపాలిటీ వ్యవహరించాలని గండె వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజల నుంచి వస్తున్న ఆరోపణలు, సందేహాలపై మున్సిపాలిటీ అధికారులు అధికారికంగా స్పందించి వివరణ ఇవ్వాలని ఆయన కోరారు.

# స్నేహానికి నిలువెత్తు నిదర్శనం

## అనారోగ్యంతో ఉన్న బాల్యమిత్రుడికి భరోసానిచ్చిన మిత్రులు



చర్ల, (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా): కష్టాల్లో ఉన్న స్నేహితుడికి అండగా నిలవడమే అసలైన స్నేహం అన్న మాటను చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆచరణలో చూపారు, అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తమ బాల్యమిత్రుడు కురిచేటి రాఘవేంద్రరావుకు అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్నారు. చర్ల మండలంలోని గొమ్ముగూడెం గ్రామానికి చెందిన రాఘవేంద్రరావు ఆరోగ్యం క్షీణించిందని తెలుసుకున్న అతని సహచర మిత్రులు చలించిపోయారు,చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, తామందరూ కలిసి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. ఆదివారం రాఘవేంద్రరావు నివాసానికి చేరుకున్న మిత్రబృందం, ఆయనకు రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు

అదే తపన అదే ప్రేమ

ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, రాఘవేంద్రరావు త్వరగా కోలుకుని, మళ్ళీ పూర్వపు ఆరోగ్యంతో, ఉత్సాహంతో మనందరి మధ్యకు తిరిగి రావాలన్నదే మా కోరిక. ఒక మిత్రుడిగా ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం మా బాధ్యత అని భావోద్వేగంతో పేర్కొన్నారు, స్నేహితుల నుంచి అందిన ఈ అండ, రాఘవేంద్రరావు కుటుంబ సభ్యులకు కొండంత ధైర్యాన్ని ఇచ్చింది. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన మిత్రబృందానికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

ఈ ఆత్మీయ కార్యక్రమంలో మిత్రులు బడుగు రాజు, మాణిక్యాలరావు, నవీన్, మీసాల సతీష్, శోభన్ బాబు, పాపారావు, చింతా సతీష్, ఆర్. సతీష్, బాలకృష్ణ, పూజారి రమణయ్య, రవికుమార్, జనార్ధన్, జోగారావు, టి. రాజేష్, రమణాచారి, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. స్నేహితుల మధ్య ఉన్న ఈ అనుబంధం చూసి స్థానికులు వారిని అభినందిస్తున్నారు

# కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకున్న మేమున్నాం సంస్థ

## – ఆర్థిక సాయం అందజేత



చర్ల, (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా): తీరని అనారోగ్య సమస్యలతో, ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్న ఒక నిరుపేద కుటుంబానికి మేమున్నాం స్వచ్ఛంద సంస్థ ఆపన్నహస్తం అందించింది, చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామానికి చెందిన కూరపాటి వీరయ్య (70) కుటుంబం ప్రస్తుతం అత్యంత దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటోంది

కుటుంబ నేపథ్యం

వీరయ్య వృద్ధాప్యం కారణంగా మోకాళ్ళ నొప్పులతో అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉండగా, ఆయన భార్య రెండు కిడ్నీలు విఫలమై మందులతో కాలం వెళ్లదీస్తోంది, వీరికి తోడుగా ఉన్న కుమారుడు నర్సింహా (35) లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నాడు, వైద్యం చేయించుకునే స్తోమత లేక, ఇద్దరు మనవరాళ్ల చదువుల భారం పడటంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది, ప్రస్తుతం వారి కుమార్తె స్వరూప తన రెక్కల కష్టంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పోరాడుతోంది

భరోసానిచ్చిన మేమున్నాం సంస్థ

ఈ కుటుంబం పడుతున్న ఇబ్బందులను గమనించిన మేమున్నాం టీమ్, వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రత్యేక ఫండ్ రైజింగ్ చేపట్టింది. దాతల సహకారంతో సేకరించిన రూ. 10,500 ఆర్థిక సాయాన్ని సోమవారం ఉదయం 11:30 గంటలకు చర్లలోని సంస్థ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు, సంస్థ క్రియాశీల సభ్యులు కవ్వాల రాము ఈ సాయాన్ని అందించారు

సేవలో భాగస్వాములే గొప్ప దాతలు:

ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ దాతలు అందించే ప్రతి రూపాయి పేదవారి జీవితాల్లో వెలుగు నింపుతుంది, మానవత్వం చాటుకుంటూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దొడ్డి సూరిబాబు, జవ్వాది సతీష్, చింతలపాటి అశోక్, అయ్యంగిరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచిన మేమున్నాం సంస్థ సభ్యులపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మందమర్రి, జూలై 20 (విజన్ ఆంధ్ర) : ఆగస్ట్ 2 న మంచిర్యాల జిల్లాలో నిర్వహించే నాలుగో మహా సభ జయప్రదం చేయాలని ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ పిలుపునిచ్చారు. సోమవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి సివిల్ కార్మికులతో కలిసి జిల్లా మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,హక్కుల సాధన కోసం కార్మికులంతా ఏకమై పోరాటం చేయాలన్నారు. లింగయ్య,హరి రామకృష్ణ,పోలు తదితరులు పాల్గొన్నారు.



# మంచి నీటి సమస్యకు సర్పంచ్ తక్షణ పరిష్కారం

బోథ్. జూలై 20. (విజన్ ఆంధ్ర) బోథ్ మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్యను స్థానిక సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ తీర్చారు. హాస్టల్ లో ఉన్న బోరు మోటార్ చెడిపోవడంతో విద్యార్థినీలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా విషయాన్ని హాస్టల్ వార్డెన్ సౌజన్య సోమవారం సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ దృష్టికి తీసుకెళ్లారు. కాగా వెంటనే స్పందించిన సర్పంచ్ వాటర్ ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి విద్యార్థినీలకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవో అశోక్, కుర్మే మహేందర్, హాస్టల్ వార్డెన్ సౌజన్య పాల్గొన్నారు. విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించినందుకు విద్యార్థినీలు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## గుట్కా అంబర్ లు అమ్మడానికి మాకు కోర్టు అనుమతిని ఇచ్చింది మమ్మల్ని ఆపలేరు.

# జిల్లా కేంద్రంలో ఓ వ్యక్తి హల్చల్



భూపాలపల్లి జిల్లా జులై 20 (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి టౌన్ లో కిరాణా దుకాణాలకు గుట్కా, అంబర్ ప్యాకెట్లు సప్లై చేస్తుంటాడు, నన్ను ఎవరు ఎం చెయ్యలేరు అన్నట్లుగా వ్యవహారిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. మొన్న ఈమధ్యన టాస్క్ ఫోర్స్ పోలీస్ లు అతన్ని పట్టుకొని స్టాక్ సీజ్ చేసి కేసులు కూడా పెట్టడం జరిగింది. అయినా అతనిలో మార్పు రాలేదు మళ్ళీ దందా మొదలు పెట్టాడు. అసలు పొగాకు ఉత్పత్తుల పై నిషేధం ఉందా? లేదా అనే విషయాలు పోలీస్ లు చూసుకోవాలని యువత గుట్కా లు, అంబర్ లుగంజాయి బారిన పడి చెడు వ్యాసనాలకు బానిసలు అవుతున్నారని పోలీస్ లు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 3 రోజుల శిక్షణ ప్రారంభం



చౌటకూర్ జూలై 20 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో చౌటకూర్ మండలం కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల తెలుగు మాధ్యమం, ఇంగ్లీష్ మాధ్యమం ఉపాధ్యాయులకు మండల స్థాయిలో సమగ్ర ఉపాధ్యాయ శిక్షణ (ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్) నిర్వహిస్తున్నట్లు చౌటకూర్ మండల వనరుల కేంద్రం వెల్లడించింది.రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) మార్గదర్శకాల మేరకు ఈ శిక్షణను రెండు విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి విడత జూలై 20 నుంచి 22 వరకు, రెండో విడత జూలై 23 నుంచి 25 వరకు కొనసాగనుంది. ప్రతి మండలంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) ఎంపిక చేసిన కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. దీనిలో భాగంగా చౌటకూర్ మండలంలోని ప్రతి పాఠశాల నుంచి ప్రతి విడతలో 50 శాతం మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీలు) హాజరైనారు. జిల్లా స్థాయిలో ఇప్పటికే శిక్షణ పొందిన ప్రతి మండలం నుంచి నలుగురు మండల రిసోర్స్ పర్సన్లు (ఎంఆర్పీలు) --- ఇద్దరు తెలుగు, ఒకరు ఇంగ్లీష్, ఒకరు గణితం --- మండల స్థాయి శిక్షణలో వనరుల వ్యక్తులుగా సేవలందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. శిక్షణ ప్రారంభానికి ఒక రోజు ముందే వేదికల వద్ద ప్రణాళిక సమావేశం నిర్వహించి, ఇంటరాక్టివ్ అయినారు.ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పీలు)తో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయి అని మండల వనరుల కేంద్రం అధికారిని అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు, సి ఆర్ పి , కే లక్ష్మీ నరసింహారావు, శేఖర్, యశోద, కౌసల్యాదేవి,ఆంజనేయులు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు ఎంఇఓ అనురాధ పాల్గొనడం జరిగింది.

# అడవి బిడ్డల ఆత్మగౌరవ కెరటం: మద్ది రామచంద్ర

విజన్ ఆంధ్ర , అశ్వారావుపేట నియోజకవర్గం : జులై 21 అది 1990ల కాలం. అడవి ఒడిలో పుట్టి, అమాయకత్వమే పెట్టుబడిగా బతుకుతున్న గిరిజనులకు తమ హక్కులేమిటో కూడా తెలియని రోజులవి. ముఖ్యంగా "నాయకపోడు" గిరిజనుల పరిస్థితి మరీ అగమ్యగోచరం. ప్రత్యేక గుర్తింపు లేక, గోండు తెగలో కలపడం వల్ల చట్టబద్ధంగా రావాల్సిన రిజర్వేషన్లు దక్కక ఆ సమూహం తీవ్ర అన్యాయానికి గురవుతోంది. ఆ చీకటి రోజుల్లో నాయకపోడుల గుండెల్లో ఆత్మగౌరవ దీపాన్ని వెలిగించిన ఉద్యమ కెరటమే దివంగత శ్రీ మద్ది రామచంద్రు.





ఊరూరా వెలిగిన చైతన్య దీపం

నాయకపోడు గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు తేవాలనే తపనతో 1993లో నాయకపోడు సేవా సంఘం'ను నెలకొల్పారు రామచంద్రు. మందమర్రి కేంద్రంగా రూపుదిద్దుకున్న ఈ ఉద్యమం క్రమంగా దండకారణ్యమంతటా విస్తరించింది. ఉట్నూరు బడుల్లో చిన్న చిన్న సమావేశాలతో మొదలైన ఈ ప్రస్థానం... ఖమ్మం, పశ్చిమ గోదావరి, ఆదిలాబాద్ జిల్లాల్లోని ప్రతి గూడేనికీ చేరింది. వయసును సైతం లెక్కచేయకుండా పల్లె పల్లె తిరుగుతూ, చదువుకున్న కుర్రాళ్లను, గూడెం పెద్దలను ఏకం చేస్తూ ప్రయాణించారు.

-అడ్డంకులు దాటిన ప్రయాణం

-1994లో పశ్చిమ గోదావరి జిల్లా కొల్లువారిగూడెంలో జరిగిన కొర్రాజుల కొలుపు అయినా, 1995లో జరిగిన చారిత్రక గాంధారి ఖిల్లా జాతర అయినా... రామచంద్రు అడుగుజాడల్లో వేలాదిమంది గిరిజనులు కదిలారు. తిమ్మాపురం వాగులు, దట్టమైన అడవులు, ఆర్థిక ఇబ్బందులు ఏవీ వారి సంకల్పాన్ని అడ్డుకోలేకపోయాయి. 1995 అక్టోబరు 26న సత్తుపల్లి వేదికగా జరిగిన సభకు సుమారు 4,000 మంది గిరిజనులు తరలివచ్చి తమ నిరసన గళాన్ని వినిపించారంటే ఆ నాడు రామచంద్రు గారు రగిల్చిన చైతన్యమే కారణం.

**చెరగని జ్ఞాపకం... చిరస్మరణీయ సేవలు**

సత్తుపల్లి సభతో నాయకపోడుల సమస్యలకు ఒక పరిష్కార మార్గం చూపించిన ఆ ఉద్యమ నేత, 2000 మే 10న కన్నుమూశారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, గిరిజన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, వేసిన బాట నేటికీ ప్రతి గూడెంలోనూ మార్మోగుతూనే ఉంది. నాయకపోడు గిరిజనుల ఆత్మగౌరవ చరిత్రలో మద్ది రామచంద్రు గారి పేరు ఎప్పటికీ చెరగని సంతకం.

జోహార్ మద్ది రామచంద్రు!

# గంజాయి ముఠాల ఆగడాలతో భయగుప్పెట్లో సంజయ్‌పురి కాలనీ..!

**-జగద్గిరిగుట్ట రోడ్ నెం.--దీ, బ్లాక్--9, 10లో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయంటూ స్థానికుల ఆరోపణలు**

**-ఉదయం 5 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 3 గంటల వరకు రోడ్లపై గుమికూడుతున్న యువకులపై ఫిర్యాదులు**

**-ప్రత్యేక నిఘా, సీసీ కెమెరాలు, గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి**



జగద్గిరిగుట్ట, జులై 20(విజన్ ఆంధ్ర): జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజయ్‌పురి కాలనీ రోడ్ నెం.--దీ, బ్లాక్--9, 10 ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయంటూ స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంజాయి సేవించే వ్యక్తులు, ఆకతాయిల గుంపులు ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజామున 3 గంటల వరకు రోడ్లపై గుమికూడుతున్నారని, దీంతో కాలనీలో భయాందోళన వాతావరణం నెలకొన్నట్లు ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ పరిస్థితుల కారణంగా ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, నైట్‌షిఫ్ట్ విధులు ముగించుకుని ఇంటికి చేరుకునే ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపై గుమికూడి దారిన వెళ్లే వారిని ఇబ్బందులకు గురిచేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, ప్రశ్నించిన వారిని బెదిరించడం, కొన్నిసార్లు దాడులకు యత్నించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వారు ఆరోపించారు. ఈ సమస్యపై సంజయ్‌పురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు గతంలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించలేదని పేర్కొన్నారు. అప్పుడప్పుడు మాత్రమే పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడంతో సమస్య కొనసాగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో మహిళలు, చిన్నారులు, వృద్ధులు రాత్రి వేళల్లో బయటకు రావడానికి భయపడే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. భద్రతా లోపం కారణంగా ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్ నెం.--దీ, బ్లాక్--9, 10 ప్రాంతాన్ని సున్నిత ప్రాంతంగా గుర్తించి 24 గంటల పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, కీలక కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గంజాయి విక్రయం, వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సంజయ్‌పురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున నగర పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పరిస్థితిని సమీక్షించాలని, ప్రజల్లో భద్రతాభావాన్ని పునరుద్ధరించేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు నిర్ధారించి, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

: కాలనీవాసుల ప్రధాన డిమాండ్లు

ఈ మేరకు సంజయ్‌పురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున నగర పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తూ, 24 గంటల పోలీసు నిఘా, నిరంతర పెట్రోలింగ్, కీలక కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, గంజాయి విక్రయం, వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు నిర్భయంగా సంచరించే వాతావరణాన్ని కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించి, చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# మందు బాబులకు అడ్డగా 'ఠాగూర్ స్టేడియం'

మందమర్రి, జూలై 20 (విజన్ ఆంధ్ర) : సింగరేణి ప్రాంతంలో క్రీడాకారుల కొరకై ఏర్పాటు చేసిన సింగరేణి మైదానాలు మందు బాబులకు అడ్డగా మారాయి. స్థానిక రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియాలోని ఠాగూర్ మైదానం మందు పార్టీలకు కేరాఫ్ అడ్రస్ అయ్యాయి. ఇటీవల మైదానంలోని మెట్ల మీద కాటన్ మద్యం ఖాళీ సీసాలు ఉదయం వ్యాయామానికి వచ్చే వారికి దర్శనమిచ్చాయి. అంతే కాకుండా ఖాళీ సీసాలను పగల గొట్టడంతో ప్రమాదకరంగా మారింది. కాగా సింగరేణి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మైదానంలో మద్యం సేవించడంతో పాటు ఖాళీ సీసాలు కనిపిస్తున్నాయని కార్మికులు,క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో ప్రత్యేక సెక్యూరిటీ గార్డులను నియమించి మందు బాబుల నుంచి మైదానాన్ని పూర్తిగా కాపాడాల్సిన బాధ్యత సింగరేణి అధికారులపై ఉందంటున్నారు.

### కొత్తచెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న

## అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలి


### బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 20 :కొత్తచెరువులోని ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ రెండవ తేదీన ఇరిగేషన్ అధికారులు కలెక్టర్కు సర్వే చేసి రిపోర్ట్ ఇచ్చినప్పటికి కానీ ఇప్పటివరకు కూడా ఎఫ్ఎల్ పరిధిలో ఉన్నటువంటి అక్రమ కట్టడాలను కూల్చడంలో రెవెన్యూ మరియు మునిసిపల్ అధికారుల వైఫల్యం ఎందుకు ప్రశ్నించారు. వెంటనే కొత్తచెరువు ఎఫ్టిల్ పరిధిలో ఉన్నటువంటి కట్టడాలను వెంటనే తొలగించాలని సోమవారం రోజున హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ కోట్ల రూపాయలతో కొత్తచెరువును మినీ ట్యాంక్ బందుతోపాటు ఆరేపల్లి రోడ్డు రవాణా గురించి బైపాస్ చేయించడం జరుగుతుందని,కాబట్టి ఇప్పటికైనా ఇరిగేషన్ మరియు రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో ఎఫ్టిఎల్ లో ఉన్న అక్రమ కట్టడాలను గుర్తించి అక్రమ కట్టడాలను వెంటనే కూల్చేయాలన్నారు.

## ప్రజావాణితో సమస్యలు సత్వర పరిష్కారం...

### ఆర్డీఓ విజయకుమారి..

బోధన్, జులై 20(విజన్ ఆంధ్ర) : ప్రజావాణి తో ప్రజల సమస్యలు సత్వరం పరిష్కారమవుతాయని బోధన్ ఆర్డీఓ విజయకుమారి పేర్కొన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో బోధన్ డివిజన్ ప్రజావాణి కార్యక్రమం ఆర్డీఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజావాణిలో మొత్తం 4 దరఖాస్తులు నమోదు అయ్యాయి. గ్రామ సొసైటీ నుండి పెస్టిసైడ్ సబ్సిడీ పొందలేదని ఫిర్యాదు, ఇంటి నంబర్ మంజూరు కొరకు, ఒక ప్రైవేట్ స్థలంలో అక్రమంగా కట్టిన గోడ ను కూల్చాలని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు గురించి అభ్యర్థులు తమ ఫిర్యాదులను ఆర్డీఓ కు అందజేశారు.



# మధిరలో విద్యార్థులతో మహాత్మా గాంధీ శాంతి సేన మానవహారం

మధిర,జూలై20(విజన్ఆంధ్ర)ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద లడక్ సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనమ్ వాంగ్చుంగ్ చేపట్టిన నిరాహార దీక్షను బలవంతంగా విరమింపజేయడాన్ని ఖండిస్తూ, పార్లమెంట్ సమావేశాల్లో కాక్రోచ్ జనతా పార్టీ ప్రస్తావించిన అంశాలపై సమగ్ర చర్చలు జరగాలని కోరుతూ మధిర పట్టణంలో మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మధిర పట్టణంలోని గౌట్ జూనియర్ కాలేజి సమీపంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడిన గాంధీ శాంతి సేన ప్రతినిధులు, విద్యార్థుల సమస్యలు, నీట్ పరీక్షలపై వ్యక్తమవుతున్న ఆందోళనలు, విద్యా వ్యవస్థలో పారదర్శకత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. సోనమ్ వాంగ్చుంగ్ చేపట్టిన నిరాహార దీక్ష దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువతలో చర్చనీయాంశంగా మారిందని, ప్రజాస్వామ్య పద్ధతిలో చేపట్టిన నిరసనలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై రాజకీయాలకు అతీతంగా చర్చించి, తగిన నిర్ణయాలు



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు విద్యా రంగంలో నమ్మకం, పారదర్శకత పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ శాంతి సేన సభ్యులు మొగిలి శ్రీను,బొక్క పుష్పరావు,రావూరి వాసు ,కోనేటి సతీష్ ,అనిల్ కుమార్ పవన్,పండు,మరియు స్థానిక విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# పోసానిపల్లిలో తడి-పొడి చెత్త వేర్వేరుగా సేకరణకు చెత్త బుట్టల పంపిణీ

చౌటకూర్, జూలై 20 (విజన్ ఆంధ్ర): స్వచ్ఛ గ్రామాల నిర్మాణం లక్ష్యంగా చౌటకూర్ మండలం పరిధిలోని పోసానిపల్లి గ్రామంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు తడి, పొడి చెత్తను విడివిడిగా నిల్వ చేసేందుకు ప్రత్యేక చెత్త బుట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని సూచించారు. ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని వివరించారు. ఎంపీవో సువర్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను



ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంటిలో చెత్తను వేర్వేరుగా నిల్వ చేయడం అలవాటు చేసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె రేణుక బాలరాజు, ఎంపీవో సువర్ణ, ఎంపీడీవో కే. శంకర్, గ్రామ కార్యదర్శి అశోక్, ఉప సర్పంచ్ రమేష్, గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోళ గోపాల్, నాగరత్నం, గాడపల్లె పోచయ్య, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హౌస్ అరెస్ట్..

## - అంకాపూర్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసు యంత్రాంగం

నిజామాబాద్, జూలై 20: (విజన్ ఆంధ్ర )అంకాపూర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు బయలుదేరిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాను సోమవారం పోలీసులు ఇంటి వద్దే అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అనవసర వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు.

గత రెండున్నర సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందించిన నిధులు, అభివృద్ధి కార్యక్రమాలపై తాము ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించే ధైర్యం కాంగ్రెస్ నాయకత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని, మరోవైపు ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ వైఖరితో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులను, రాజకీయ నాయకులను అడ్డుకోవడం, హౌస్ అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్య అని ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడానికి బీజేపీ సిద్ధంగా ఉంటే, దానిని అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.

ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెళ్తుండగా ఎక్కడికక్కడ వారిని అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ప్రభుత్వ అసహన వైఖరికి నిదర్శనమని అన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు



## ముఖ్యమంత్రి తమ సమస్యల సాధన కొరకు Post Card ఉత్తరం ద్వారా ఉద్యోగుల నిరసన పిలుపు

TSUTF



- జిల్లా కార్యదర్శి మరియు పరకాల మండల అధ్యక్షులు
- మేరుస ప్రసన్న రెడ్డి

**హనుమకొండ జిల్లా (పరకాల విజన్ ఆంధ్ర జూలై 20)**

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నమస్కరించి వ్రాయునది మేము యెస్ యస్ ఏ (సాూూ)। (ఖ+దీఎ) యుఆరియస్ (ఖ=సా ) / లలో పని చేసే కాంట్రాక్ట్ సిబ్బంది, గత 15 సం లుగా ఈ సంస్థలో పనిచేస్తున్న మా యొక్క కష్టాలు వర్ణసాజీవం, తన వేతనాలతో 24 గాటలు విధుల్లోనే గడపవల్సిన పరిస్థితి కనీస రక్షణ కూడ లేకుండా విధులు నిర్వహించాల్సి వస్తుంది . మా గోడును వినిపించుకోవడానికి అనేక రకాల ఆందోళనలు చేసి నప్పటికి అధికారులు స్పందించిక మా పరిస్థితుల్లో ఎలాంటి మార్పులేక కూలీల పరిస్థములను ఎదుర్కొంటున్నాము. మాపట్ల మీరు మానవవ్వంలో అలోచించి న్యాయం చేస్తారనే ఆశలతో విధావని పరిస్థితు లో ఈ ఉత్తరం ద్వారా మ బాధలను మీరు తెలియజేస్తున్నాము మా డిమాండ్స్ మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలి

రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు కల్పించాలి

హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

29 రోజుల సమ్మె కాలపు వేతనం చెల్లించాలి

ఉద్యోగులందరికీ వారి స్థాయిని బట్టి క్యాడర్ డిసైడ్ చేయాలి

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మరియు మండల అధ్యక్షుడు మెరుగు ప్రసన్న జిల్లా ఉపాధ్యక్షుడు రాజారాం, మండల జనరల్ సెక్రెటరీ బిక్షపతి ,పరకాల ఎంఈఓ సురేందర్ , రజియా సుల్తానా సాూూ ఉద్యోగులు శ్రీనివాస్ ,రమేష్ ,మహేందర్ శ్రీలత ,సురేష్, రమాదేవి సారంగపాణి ,తదితరులు పాల్గొన్నారు

## అమ్మ చేతి తొలి ముద్ద" కార్యక్రమం ప్రారంభం

బోథ్ , జూలై 20. (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం చిన్నారుల పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న "అమ్మ చేతి తొలి ముద్ద" కార్యక్రమాన్ని బోథ్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రం-5వ సెంటర్ సోమవారం సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, వార్డు సభ్యులు షైక్ షాకీర్, రాకేష్ లు ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులకు చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అపర్ణ, ఆశా వర్కర్ పుష్ప, ఆయా సత్యమ్మ తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 16న రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం

- డాక్టర్ పిడమర్తి రవి
- రేవంత్ రెడ్డి పై ప్రేమ యుద్ధం చేయాలనుకుంటున్న ఉద్యమకారులు
- కేకే కమిటీ వేసిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను తెగించి రాష్ట్రం సాధించిన తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అప్పటి తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చింది కేవలం విద్యార్థులు మాత్రమేనని వచ్చిన రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు తమ ఉద్యమం ముందుకు సాగుతుందని రేవంత్ రెడ్డి పై ప్రేమ యుద్ధం మొదలు పెడతామని తెలంగాణ రాష్ట్ర సాధించిన విరోచత ఉద్యమ వీరులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి ఉద్యమకారులకు రావాల్సిన సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేకే కమిటీని నియమించడం తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న చిత్తశుద్ధి అని రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులను గుర్తించి వారికి రావాల్సిన హక్కులను ఉద్యమకారులకు అందిస్తే మరో 20 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతారని వారి నాయకత్వాన్ని తెలంగాణ ఉద్యమకారులు బలపరుస్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా గుర్తింపు కార్డు మరియు పెన్షన్ ఇవ్వాలని ప్రధానమైన డిమాండ్ తో ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో తెలంగాణ ఉద్యమకారులు ఐక్య సంఘ నాయకులు పాల్గొని మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోక్తలు మాట్లాడుతూ సెప్టెంబర్ 16న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతంకై అన్ని జిల్లా మరియు యూనివర్సిటీలు సందర్శించి సన్నాహక సమావేశాలు నిర్వహించే అప్పటి తెలంగాణ విద్యార్థి గర్జన ఎలా నిర్వహించాము అదే స్థాయిలో మరో సభ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉద్యమకారులు రాత్రిక స్వప్న, రాస వెంకట్ ముదిరాజ్,వడ్డే ఎల్లన్న,సంపత్ నాయక్, గద్దల అంజిబాబు, సాంబశివ గౌడ్, చెరుకు మణికంఠ, ఎండి రహీం,ఎండల ప్రదీప్, గడ్డం శ్రీరామ్, డాక్టర్ రేష్మ హుస్సేన్, కందుల శ్రీను,ముత్యం గౌడ్,అందే కృష్ణ, దర్శనం జాన్, మండ్ల రవి, పల్స ఆంజనేయులు, బోరెల్లి సురేష్, వెంకట్,తిరుమనపల్లి ప్రశాంత్, వెంకట్ నాయక్, జోగు గణేష్, మొగిలిగిద్ద ప్రసాద్, కల్వకుర్తి శ్రీశైలం, ఆరె కంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఒక గంట 15 నిమిషాల్లో 50 చిత్రాలు.. 'విశ్వగురు వరల్డ్ రికార్డు' సాధించిన బాలుడు వేదార్త్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 21: చిత్రలేఖనంలో ఐదున్నరేళ్ల మాస్టర్ వేదార్త్ అరుదైన ఘనత సాధించాడు. కేవలం గంటా 15 నిమిషాల్లో "ఏనుగు" థీమ్‌పై 50 చిత్రాలు గీసి విశ్వగురు వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించాడు. నిజాంపేట్‌కు చెందిన డాక్టర్ ఉప్పల మణికంఠ, డాక్టర్ శ్రీలత దంపతుల కుమారుడైన వేదార్త్ నిజాంపేట్‌లోని కేపీఆర్ దివ్య ప్రభాస్ ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తన అసాధారణ ప్రతిభను ప్రదర్శించాడు. సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థి అయిన వేదార్త్ ప్రత్యక్షంగా 50 విభిన్న ఏనుగు చిత్రాలను గీసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. వేదార్త్ ప్రతిభను పరిశీలించిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ఈ ఘనతను అధికారికంగా విశ్వగురు వరల్డ్ రికార్డుగా నమోదు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం మాట్లాడుతూ, వేదార్త్ గీసిన ప్రతి చిత్రంలో భావవ్యక్తీకరణ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ సత్యవోలు రాంబాబు, డాక్టర్



సారంగపాణి, ప్రముఖ చిత్రకారుడు సురేష్, ప్రముఖ వాస్తు నిపుణుడు, ఈనాడు కాలమిస్ట్ కృష్ణాది శేషు, హైకోర్టు న్యాయవాది సీహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేదికపై వేదార్త్ ఏకాగ్రతతో వరుసగా 50 చిత్రాలను గీయడం అతిథులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచిన వేదార్త్‌ను అతిథులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కూకట్‌పల్లిలో వైభవంగా శ్రీ వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జులై 21: కూకట్‌పల్లి శాంతినగర్‌లోని కుర్తాళ శ్రీ సిద్ధేశ్వర పీఠం విభాగము శ్రీ వారాహి, శ్రీ రాజశ్యామల, దశమహావిద్య పరివార సమేత శ్రీ లలితా కామేశ్వరి దివ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ వారాహి దేవి నవరాత్రి మహోత్సవాలు గత ఆరు రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. సోమవారం మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ వారాహి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో భక్తులు కుటుంబ శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు విశేష పంచామృతాభిషేకం, మహిళలతో కుంకుమార్చన, విశేష హోమాలు, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం భక్తులతో పారాయణం నిర్వహించిన అనంతరం నక్షత్ర హారతిని వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ వారాహి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోగా, వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య నవరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



## రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల సవరణ కార్యక్రమం

బంగారు పాల్యం జూలై 20 విజన్ ఆంధ్ర ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల సవరణ కార్యక్రమం భాగంగా పూతలపట్టు నియోజకవర్గం ERO G విజయలక్ష్మి ఈరోజు బంగారుపాలెం మండలం బి ఎల్ ఓలా సమావేశంలో బంగారుపాళ్యం తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్వోల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో బిఎల్వోలుగా ఉన్నవారు ప్రతి ఇంటికి పోయి తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను నమోదు చేయాలని ఆమె ఈ సమావేశంలో తెలిపారు అలాగే చనిపోయిన వారి వివరాలు సేకరించి ఓటర్ల జాబితా నుండి తొలగించాలని అలాగే రెండు చోట్ల ఓటర్లను గుర్తించి ఒకచోట మాత్రమే ఓటు ఉండేటట్లు నమోదు చేయాలని ఆమె కోరారు బంగారుపాలెం మండలం నందు 68 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని ఈ పోలింగ్ బూతుల్లో ఎలాంటి తప్పులు లేకుండా సవరించాలని ఈ కార్యక్రమం ఇప్పటివరకు ఈ మండల కేంద్రంలో పూర్తయినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం తాసిల్దార్ షబ్బీర్ భాష బిఎల్ఓ లు పాల్గొన్నారు

## ఒక పుస్తకం మంచి మిత్రునితో సమానం

కుల్కచర్ల, జూలై, 20(విజన్ ఆంధ్ర): ఒక పుస్తకం మంచి మిత్రునితో సమానం అని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ముజాహిద్ పూర్ సర్పంచి చంద్రభూపాల్ రావు అన్నారు. ముజాహిద్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు... విద్యార్థులు సమకాలీన అంశాలతో కూడిన జ్ఞానాన్ని పెంచుకోవడానికి గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏర్పాటు చేసిన గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో రకాల పుస్తకాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వద్ద విద్యుత్ ప్రమాదం పొంచి ఉంది..

**- చెట్ల తొలగింపుకు తల్లిదండ్రుల డిమాండ్**



చౌటకూర్, జూలై 20 (విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ పెరిగిన టేక్ చెట్లు విద్యుత్ తీగలను తాకడంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈదురు గాలుల సమయంలో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను తాకి మెరుపులు, స్పార్కింగ్ సంభవిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. వర్షాలు కురిసినప్పుడు పాఠశాల ఆవరణలో నీరు నిలిచిపోవడంతో, విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్ల కారణంగా కరెంట్ నేలలోకి ప్రవహించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజల భద్రతకు ఇది ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత శాఖలు స్పందించి విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఆలస్యం చేస్తే ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తూ, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం చేయడం కాంగ్రెస్ శ్రేణులందరి బాధ్యత

**నర్సారెడ్డి భూపతిరెడ్డి**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలి**

**-బూత్ స్థాయి అధికారులతో పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచన**

**-ఓటర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు.**

**-బౌరంపేట్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు, బూత్ కోఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశం**



కుత్బుల్లాపూర్, జూలై 20 (విజన్ ఆంధ్ర);ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడం కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరి బాధ్యత అని మాజీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్కల విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ సమన్వయకర్తలు, బూత్ సమన్వయకర్తలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులతో పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రస్తుతం అత్యంత కీలక దశలో ఉందని, ఈ సమయంలో నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల నుంచి దరఖాస్తు పత్రాలు సేకరించి వాటి నమోదు పూర్తయ్యే వరకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నియోజకవర్గవ్యాప్తంగా అవగాహన సమావేశాలు నిర్వహించి, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమని, అందువల్ల ఈ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నర్సారెడ్డి వీరారెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సదానందం, నర్సారెడ్డి బాల్‌రెడ్డి, బేంబడి హనుమంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శామీర్పేట్ ప్రకాశ్‌రావు, పోచి మహేష్, మన్నే కుమార్, యాదగిరి, సాల్మన్‌రాజు, పోచంపల్లి బాలరాజు, బైండ్ల దయానంద్, కోటేశ్వరరావు, మధులత రెడ్డి, షరీఫ్, రజియా, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల క్షేమమే ధ్యేయం -నాగరాజు

అనంతపురం జులై 20 ( విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్నివసతులను కల్పించి వారి క్షేమం కోసం పనిచేస్తున్నట్లు దిమ్మగుడి హాస్టల్ వార్డెన్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులను తమ సొంత కుటుంబీకులతో సమానంగా చూసుకుంటూ ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నామని అన్నారు. అదేవిదంగా తాను వికలాంగుడిని అయినప్పటికీ క్రమం తప్పకుండా హాస్టల్ కు వెళ్లి విద్యార్థులతో మమేకమవుతున్నామని పేర్కొన్నారు. తనకు వేరే హాస్టల్ కు కూడా తాత్కాలిక బాధ్యతలు ఉన్నతాధికారులు ఇచ్చినప్పటికి రెండు హాస్టల్‌కు ప్రతి రోజు వెళుతున్నామని వార్డెన్ అన్నారు. ముఖ్యంగా తాను చదివిన హాస్టల్ కి వార్డెన్‌గా రావడం చాలా అనందంగా ఉందని నాగరాజు తెలిపారు. విద్యార్థులు కూడా బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు హాస్టల్ కు మంచి పేరు తీసుకురావాలని విద్యారులను కోరారు. సిబ్బంది కూడా విద్యార్తులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని వార్డెన్ నాగరాజు ఆదేశించారు.

## స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలి -మధు

అనంతపురం టౌన్ , జులై 18 ( విజన్ ఆంధ్ర ): జిల్లా కేంద్రంలో నిరుద్యోగ పేద యువతీ యువకులకు ఎంతో ఉపయోగపడే అంబేద్కర్ స్టడీ సెంటర్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్ డిమాండ్ చేస్తూ శనివారం సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అంబేద్కర్ భవన్ పక్కన కాలిగా ఉన్న హాస్టల్ భవనాన్ని పరిశీలించి తగిన మరమ్మత్తులు చేసి స్టడీ సెంటర్ ను ప్రారంభించాలని కోరామన్నారు. జిల్లాకు చెందిన ఎంతో మంది నిరుద్యోగులు తిరుపతి, విజయవాడ తదితరప్రాంతాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున మన జిల్లా లోనే అన్ని వసతులతో కూడిన స్టడీ సెంటరను నెలకొల్పి బ్యాంకు, ఎస్ఐ గ్రూప్, ఎస్ఎస్ ఆర్ఆర్ బి, డిఎస్సి వంటి పోటీ పరీక్ష లకు ఉచిత శిక్షణ పొందే అవకాశం కల్పించాలని మధు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో నాగభూషణ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులు రాష్ట్ర,దేశ స్థాయిలో విజయాలు సాధించాలి

**-మర్కుక్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి**

మర్కుక్ విజన్ ఆంధ్ర జూలై 20 : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో గల వాలీబాల్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో విజయాలు సాధించాలని మర్కుక్ మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అన్నారు.ఇటీవల ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామోత్సవం వాలీబాల్ పోటీలు సిద్దిపేటలో నిర్వహించారు.అందులో భాగంగా మర్కుక్ వాలీబాల్ టీం మొదటి,మూడవ స్థానంలో నిలిచింది.ఇలాగే రాష్ట్రస్థాయిలో మరిన్ని విజయాలను సాధించి, దేశ స్థాయిలో విజయాలు సాధించాలన్నారు.క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు.వారితోపాటు నాయకులు ములుగు రాజు,సంతోష్ కుమార్,సంజీవ్ రెడ్డి,కిషోర్ రెడ్డి,బాలకృష్ణ,సంతోష్ గౌడ్, బాలరాజు,గణేష్,నరేష్,మురళి,కృష్ణమూర్తి,క్రీడాకారులు కుమార్, చింటూ, మహేష్,భాస్కర్, వంశి,నవీన్, శ్రీపాల్, శ్రీకాంత్, రాకేష్, ప్రవీణ్,అంజి,గణేష్,కరుణాకర్,వెంకట్,సాయి తదితరులున్నారు.





# నేడు కొడంగల్ కు సీఎం రేవంత్ రెడ్డి రాక

**-అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయనున్న సీఎం**

**-సీఎం పర్యటన భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా**

కొడంగల్, జూలై 20(విజన్ ఆంధ్ర ):రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేడు కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మరియు హకీంపేట్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ పనులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించనున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి ముఖ్యమంత్రి పర్యటన మార్గం, హెలిప్యాడ్, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంతాలను సందర్శించి, సంబంధిత శాఖల అధికారులతో భద్రతా, ట్రాఫిక్, పార్కింగ్ మరియు ఇతర ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని పేర్కొన్నారు. బందోబస్తును ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, హెలిప్యాడ్ నుంచి కార్యక్రమ ప్రాంగణాల వరకు ప్రతి ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఆదేశించారు.

అలాగే ట్రాఫిక్ నియంత్రణ, యాంటీ సాబోటాజ్ తనిఖీలు, యాక్సెస్ కంట్రోల్, బారికేడింగ్, పార్కింగ్ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా,జిల్లా లోని డీఎస్పీ అధికారులు శ్రీనివాస్,జానయ్య, అంజయ్య,యాదయ్య, శ్రీనివాస్ లు కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, ఇతర పోలీసు అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటు కీలకం

**కొంపల్లిలో ఎస్ఐఆర్--2026 ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపు**

**-నంది చౌక్ పార్క్, జయభేరి పార్క్‌లలో అవగాహన కార్యక్రమాలు**

**-అర్హులంతా ఓటరుగా నమోదు కావాలని సూచన**

**-ఓటరు జాబితాలో వివరాలు పరిశీలించి అవసరమైన మార్పులు చేసుకోవాలని విజ్ఞప్తి**

**-ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమని వ్యాఖ్య**

**-ఎస్ఐఆర్--2026 అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు**



కొంపల్లి, జూలై 20 (విజన్ ఆంధ్ర) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కొంపల్లి ప్రాంతంలోని నంది చౌక్ పార్క్ మరియు జయభేరి పార్క్‌లో ఆదివారం నిర్వహించిన ఎస్ఐఆర్--2026 ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు తమ పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలను ఒకసారి పరిశీలించి, అవసరమైతే వెంటనే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని పేర్కొన్న హన్మంత్ రెడ్డి, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్--2026 ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఓటరు నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, డీసీసీ కమిటీ జనరల్ సెక్రటరీ బైరి ప్రశాంత్ గౌడ్, అన్నారం గోపాల్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి, ఏ-బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక అశోక్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏరోళ్ల కృష్ణ, ఎస్.కె. ఇబ్రహీం, శ్రీనివాస్, నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కమిషనర్ సృజన ఐఏఎస్ క్షేత్రస్థాయి తనిఖీ

**కొంపల్లిలో 'ప్రతిరోజు ఒక వార్డ్' కార్యక్రమంలో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం**

**-ఎన్‌సీఎల్ కాలనీ, నోబుల్ ఎన్‌క్లేవ్‌లో పర్యటించిన కమిషనర్**

**-డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై సమీక్ష**

**-స్థానికుల ఫిర్యాదులు స్వీకరించి తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు**

**-ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేసిన జెమ్మి దేవేందర్**

**-ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజలు, కాలనీ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు**

కొంపల్లి, జూలై 20 (విజన్ ఆంధ్ర) ; సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన "ప్రతిరోజు ఒక వార్డ్" కార్యక్రమంలో భాగంగా కమిషనర్ సృజన ఐఏఎస్ సోమవారం కొంపల్లి డివిజన్ పరిధిలోని ఎన్‌సీఎల్ కాలనీ మరియు నోబుల్ ఎన్‌క్లేవ్ ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడిన కమిషనర్ పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌సీఎల్ కాలనీ వాసులు ప్రధానంగా డ్రైనేజీ సమస్యతో పాటు కాలనీలో నెలకొన్న ఇతర మౌలిక వసతుల లోపాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓర్పుగా విన్న కమిషనర్, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొంపల్లి మాజీ సర్పంచ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెమ్మి దేవేందర్ కొంపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రజా సమస్యలను వివరిస్తూ కమిషనర్ సృజన ఐఏఎస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కమిషనర్ సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను దశలవారీగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరీ ప్రశాంత్ గౌడ్, కొంపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధిరెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ లేబర్ సెల్ అధ్యక్షుడు కావలి గోపాల్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, ఖదీర్, కావలి నవీన్ ముదిరాజ్, ఎన్‌సీఎల్, నోబుల్ ఎన్‌క్లేవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు సారికా రెడ్డి, శశిధర్, నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హత్య చేసి ఆనవాళ్లు చెరిపే యత్నం...



**- నిందితుడికి యావజ్జీవం**

**-జీడిమెట్ల పోలీసుల పకడ్బందీ దర్యాప్తుకు న్యాయస్థానం ప్రశంసనీయ ముద్ర**

**-302, 436, 201 ఐపీసీ సెక్షన్ల కింద నిందితుడు భునేశ్వర్ సింగ్ దోషిగా నిర్ధారణ**

**-మేడ్చల్--XX అదనపు జిల్లా ఒ సెషన్స్ కోర్టు సంచలన తీర్పు**

**-హత్య అనంతరం నిప్పంటించి ఆధారాలు చెరిపివేయాలన్న కుట్ర బట్టబయలు**

**-దర్యాప్తు అధికారులు--ప్రాసిక్యూషన్ సమన్వయంతో బాధిత కుటుంబానికి న్యాయం**

**-నేరస్తులకు కఠిన హెచ్చరికగా నిలిచిన కోర్టు తీర్పు**

జీడిమెట్ల, జూలై 20 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగేళ్ల క్రితం నమోదైన సంచలన హత్య కేసులో మేడ్చల్--XX అదనపు జిల్లా ఒ సెషన్స్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పి.ఎస్. జీడిమెట్ల క్రైమ్ నెం.613/2022, ఐపీసీ సెక్షన్లు 302, 436, 201 కింద నమోదైన కేసు (ఎస్.సి. నెం.297/2023)లో నిందితుడు భునేశ్వర్ సింగ్ (46)ను అన్ని అభియోగాల్లో దోషిగా నిర్ధారిస్తూ న్యాయమూర్తి జి. భానుమతి సోమవారం తీర్పు ప్రకటించారు. విచారణలో సమర్పించిన ప్రత్యక్ష, పరోక్ష సాక్ష్యాలు, శాస్త్రీయ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను సమగ్రంగా పరిశీలించిన న్యాయస్థానం నిందితుడే హత్యకు పాల్పడి, అనంతరం నిప్పంటించి నేర ఆనవాళ్లను చెరిపివేయడానికి ప్రయత్నించినట్లు నిర్ధారించింది. దీంతో చట్ట ప్రకారం కఠిన శిక్షలు విధించింది. న్యాయస్థానం ఐపీసీ సెక్షన్ 302 కింద నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించింది. అదే విధంగా సెక్షన్ 436 కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.500 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో ఒక నెల సాధారణ కారాగార శిక్ష విధించింది. అలాగే సెక్షన్ 201 కింద మూడు నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.500 జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో నెల సాధారణ కారాగార శిక్షను ఖరారు చేసింది. ఈ కేసు దర్యాప్తును సబ్‌ఇన్‌స్పెక్టర్లు కె. గౌతమ్, ఎ. హరీష్ ప్రారంభించి, అనంతరం ఇన్‌స్పెక్టర్ ఎం. పవన్ సమర్థవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న కె. రవి కుమార్ పర్యవేక్షణలో కేసు విచారణ విజయవంతంగా పూర్తయింది. కోర్టులో ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. విజయ్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. సమన్స్ సిబ్బంది బి. నాగరాజు, బి. సత్తయ్య, వెంకటేష్, సీడీఓ జె. శ్రీనివాస్, లియాజన్ అధికారి ఎం. ఓబులమ్మ కేసు నిర్వహణలో సమర్థవంతమైన సమన్వయం అందించారు. ఈ తీర్పుతో హత్య చేసి ఆధారాలను నాశనం చేయాలని ప్రయత్నించినా చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరనే స్పష్టమైన సందేశాన్ని న్యాయస్థానం సమాజానికి ఇచ్చిందని న్యాయవర్గాలు, పోలీసు అధికారులు పేర్కొన్నారు. జీడిమెట్ల పోలీసుల శాస్త్రీయ దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సేకరణ, ప్రాసిక్యూషన్ సమర్థవంతమైన వాదనల ఫలితంగానే నిందితుడికి కఠిన శిక్షలు ఖరారయ్యాయని వారు అభిప్రాయపడ్డారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం.....

## మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్.....



పరిగి, జూలై 20 (విజన్ ఆంధ్ర). స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పరిగి మున్సిపల్ పరిధిలోని కిష్టమ్మగుడి తండా ప్రైమరి స్కూల్ విద్యార్థులకు స్థానిక ఎంఈఓ అంజయ్య, సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ లతో కలిసి కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు , చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంకిత సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కిట్స్ లు ఇవ్వడం చాలా సంతోషం అన్నారు. బ్యాగులు మ్యాట్లు చెప్పులు బాగున్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో భాగంగానే విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్నం భోజనం అందజేస్తుందని అదేవిధంగా విద్యార్థులకు బట్టలు ,షూలు తో పాటు పుస్తకాలు నోటుబుక్కులు ఇతర సామాగ్రిని కూడా అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను గుర్తించి విద్యకు ప్రోత్సాహంగా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్స్ ఇవ్వడం చాలా సంతోషమని ఆయన అన్నారు ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ పవర్, పాఠశాల చైర్మన్ వీరమని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బాలయ్య, టిఆర్ఎస్ నాయకుడు సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ఓటర్స్ తుది జాబితాలో ఉండేవిధంగా కృషి చేయాలి

## -మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో జూలై 20(విజన్ ఆంధ్ర ):అర్హులైన ఓటర్లు ప్రజాస్వామ్య వ్యవస్థకు స్ఫూర్తిగా నిలుస్తారనీఅర్హులైన ఓటర్ల నమోదు తుది జాబితాలో ఉండేవిధంగా కృషి చేయాలని బి.ఆర్.ఎస్ నాయకులకు,కార్యకర్తలకు మాజీ సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి మండలంలోని రాజపేట, రాజపేట తాండ, కడుకుంట్ల, పెద్దగూడెం, పెద్దగూడెం తండా,కిష్టగిరి, నాచహల్లి, సవాయిగూడెం, గ్రామాలలో సర్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని మాజీ మంత్రి పరిశీలించారు.బి.ఎల్.ఓ,బి.ఎల్. ఏలకు పలు సూచనలు చేశారు. నిరంజన్ రెడ్డి వెంట కె.మాణిక్యం,రఘువర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్,,దేవర్ల.నరసింహ,మాధవ్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, దేగ మహేశ్వర్ రెడ్డి,శంకర్ నాయక్, సుదర్శన్ రెడ్డి, నాగవరం నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# రహదారుల అభివృద్ధికి రూ.338.63 కోట్ల నిధులు మంజూరు

## - హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపిన రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.దిగంబర్ రావు

మెదక్ /రేగోడ్ జూలై 20(విజన్ ఆంధ్ర ): రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో, కృషి ఫలితంగా అందోల్ నియోజకవర్గం రోడ్ల అభివృద్ధి కొరకు మొత్తం రూ.338.63 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.దిగంబర్ రావు తెలిపారు. ఈ నిధులతో మునుపెన్నడు లేని విధంగా అత్యాధునిక పద్ధతిలో రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. మంజూరైన నిధులతో అల్లాదుర్గ్ నుండి మెటల్ కుంటరహదారికి రూ.217.96 కోట్లు,జోగిపేట - వట్పల్లి రహదారికి రూ.26.64 కోట్లు ,తడ్కాన్ పల్లి చౌరస్తా - సింగూర్ రహదారికి రూ.29.88 కోట్లు,కంకోల్ - రాయి కోడ్ చౌరస్తా రహదారికి రూ.33.00 కోట్లు,బుదేరా -మర్పాల్లి రహదారికి రూ.2.78 కోట్లు,రేగోడ్ - రాయి పల్లి రహదారికి రూ.9.96 కోట్లు,జోగిపేట - చింతకుంట రహదారికి రూ.4.86 కోట్లు,బొడ్మట్ పల్లి - నార్సింగి రహదారికి రూ.13.55 కోట్లు,మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.దిగంబర్ రావు మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పనే లక్ష్యంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలను అన్నిటిని ప్రధాన రహదారులతో అనుసంధానం చేయటం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, వ్యవసాయ, విద్యార్థుల, ఉద్యోగుల,వ్యాపార ఉత్పత్తుల రవాణా ను సులభతరం చేయడం, మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడంతో ఈ రహదారి పనులు కీలకంగా నిలుస్తాయని



అన్నారు. అందోల్ నియోజకవర్గ చరిత్రలోనే మునుపెన్నడు లేనివిధంగా భారీ స్థాయిలో నిధులు తీసుకచ్చి అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఏకైక నాయకులు మంత్రి దామోదర్ రాజనర్సింహ అని కొనియాడారు. అందోల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం భవిష్యత్తులో అవసరమైనన్ని మరిన్ని నిధులు సాధించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు మంత్రి కృషి చేస్తారాని అన్నారు. ఈ సందర్భంగా రేగోడ్ మండల మరియు అందోల్ నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ప్రత్యేకంగా హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ బీసీల నిధులను 100 శాతం ఖర్చు చేయాలి: గడ్డం విజయ్



తెలకపల్లి, జులై 20 (విజన్ ఆంధ్ర)ఎస్సీ ఎస్టీ బీసీ ల నిధులను 100 శాతం ఖర్చు చేయాలని బి.ఎం.పి పార్లమెంట్ ఇన్చార్జి గడ్డం విజయ్ అన్నారు సోమవారం తెలకపల్లి లో దళిత బహుజన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు ఆగస్టు 23న నాగర్ కర్నూల్ పార్లమెంట్ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ నిధులు 100% ఖర్చు చేయాలని చేపట్టే రణభేరి యాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చింత సత్తి, అంబేద్కర్ సంఘం నాయకులు చింతపల్లి శివశంకర్, జెట్టి చంద్రయ్య, గంధం అంతయ్య,చింత కృష్ణమూర్తి,ముడా వత్ శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తైక్వాండో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టుల్లో ప్రతిభ

కొత్తకోట జులై 20 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్‌లోని కాప్రాలో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై 19, 2026 నిర్వహించిన రాష్ట్ర స్థాయి తైక్వాండో బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో వనపర్తి జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన చేసి సత్తా చాటారు. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కిషోర్ కుమార్ ల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ పరీక్షలు అత్యంత క్రమశిక్షణతో జరిగాయి.

గ్రేడింగ్ టెస్ట్‌లో 'వనపర్తి తైక్వాండో అసోసియేషన్' క్రీడాకారులు కఠినమైన పరీక్షలను ఎదుర్కొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. అసోసియేషన్‌కు చెందిన ప్రముఖ తైక్వాండో కోచ్‌లు ఎ. శివ శంకర్, వీ. రవిలు తమ అద్భుత ప్రతిభతో ప్రతిష్టాత్మక 'డాన్ 3' బ్లాక్ బెల్ట్ కైవసం చేసుకున్నారు.

వీరితో పాటు వనపర్తి తైక్వాండో అసోసియేషన్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులందరూ 'డాన్ 1' బ్లాక్ బెల్ట్ సాధించి రికార్డు సృష్టించారు. కొత్తకోట మండలానికి చెందిన విద్యార్థులు పి. మాధవ్, మోహన్, జే. నిఖిల్, బి. గౌతమ్ సాయి గౌడ్, బి. హర్షిల్ దీప్ గౌడ్, పాలెం గ్రామానికి చెందిన కె.టి. వైశాలిలతో పాటు.. అగ్రహారం గ్రామానికి చెందిన క్రీడాకారులు భాను తేజ, అరుణ్, జస్వంత్, వా. అఖిల్, కార్తీక్‌లు ఈ 'డాన్ 1' బ్లాక్ బెల్ట్ సాధించిన వారిలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి బ్లాక్ బెల్ట్ సాధించిన వనపర్తి జిల్లా కోచ్ లను, విద్యార్థులను వనపర్తి తైక్వాండో అసోసియేషన్ సీనియర్ మాస్టర్లు పెంటన్న యాదవ్, నరేందర్ సాగర్, శ్రీను యాదవ్ నరేష్ నాయుడు, రమేష్ రెడ్డి, పరుశురాం శివయ్య, సురేష్, యాదగిరిలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ మాస్టర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి వనపర్తి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# అంగన్వాడీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ దుస్తుల పంపిణీ

## – సర్పంచ్ పి.వినోద్ కుమార్. పంచాయతీ సెక్రటరీ సుభావతి

మల్లకల్ జూలై 20 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ షామీమ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ పిల్లలకు ఉచితంగా ఇచ్చిన యూనిఫామ్ డ్రెస్సులను గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్,పంచాయతీ సెక్రటరీ సుభావతి చేతుల మీదుగా స్కూల్ పిల్లలకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ షామీమ్, ఆశ కార్యకర్తలు, గంగన్న, పెద్ద మునెన్న, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు

## - ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

## -మండల వ్యవసాయ అధికారి తనూజరాజ్

చారకొండ,జులై 20(విజన్ ఆంధ్ర)ఎల్ నినో (జూా చీ×చీూ) ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం మండలంలోని శేరిప్పారెడ్డిపల్లి, శాంతిగూడెం,కమలపూర్ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి తనూజరాజ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి కందులు, మినుములు,పెసర్లు,ఉలవలు, కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.

అలాగే ప్రతి పంట వాడుబడుతున్న సమయంలో లీటరు నీటికి 2 గ్రాముల యూరియా కలిపి పంటపై పిచికారీ చేస్తే 5 నుంచి 7 రోజుల వరకు బెట్ట పరిస్థితులను తట్టుకునే శక్తి పెరుగుతుందని వివరించారు. ఉద్యానవన శాఖ అధికారులు పండ్ల తోటల అభివృద్ధి, డ్రిప్ ఇరిగేషన్,స్ప్రింక్లర్ విధానాల ప్రయోజనాలు,ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు,తన్నీరు అనూష రామకృష్ణ,కొర్ర సురేష్,మార్కెటింగ్ డైరెక్టర్ రామకృష్ణ,ఏఈవో మహేశ్వరీ,హెచ్ఈవో శివలీల,ఇతర వ్యవసాయ శాఖ అధికారులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జులై 22 న రైతాంగ నిరసనలను జయప్రదం చేయండి

## - రైతు సంఘాల నాయకులు




గద్వాల జులై 20 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ కార్యాలయంలో రైతు సంఘాలు, (ఏకేఎంఎస్,ఎస్ కే ఎం) సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య, ఎస్ కే యం రాష్ట్ర నాయకులు జి గోపాల్, జిల్లా ఏకేఎంఎస్ జమ్మిచెడు కార్తీక్, జిల్లా నాయకులు, ఆశన్నలు మాట్లాడుతూ

స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంలో భాగంగా సామ్రాజ్యవాద దేశాలు మన దేశ రైతాంగాన్ని దోచుకునే విధంగా మన దేశ పాలకులు రైతులకు వ్యతిరేకమైన నిర్ణయాలు చేస్తున్నారని, వీటికి నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన అమెరికా అధ్యక్షుడు ట్రంపు, మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని, దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్మోర్చా పిలుపునిచ్చింది. మన పాలకులు ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల మేరకు సి2౦50 ప్లస్ ప్రకారము ఎంఎస్ పి. నీ ప్రకటించాలని, రైతాంగం ఉద్యమిస్తున్న కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలు చేయకుండా మన రైతులు పండించిన పంటలను ఎగుమతి చేస్తే ఆ దేశంలో పన్ను కట్టాలి, ఇతర దేశంలో పండించిన పంటలను మన దేశంలో 25% ఉన్న టారిఫ్ ను మన దేశ నాయకులు పూర్తిగా ఎత్తి వేశారు. కనుక ఎగుమతులు దిగుమతులకు అనుమతులు ఇవ్వకుండా అన్ని పంటలకు స్వామినాథ సిఫారసులను అమలు చేయాలని ఎగుమతులు దిగుమతులను ఆపివేయాలని, దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్న అన్ని అప్పులను మాఫీ చేయాలని ఎస్కేయం డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

అలాగే జూలై 25వ తేదీన ఇరు దేశాలు సంతకాలు చేయాలని ప్రయత్నిస్తున్న సందర్భంలో దీనికి వ్యతిరేకంగా జూలై 22వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ కే ఎం.నిరసనలలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి జోగులాంబ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య రెడ్డి పి వై ఎల్ జిల్లా నాయకులు దానయ్య, ఐ ఎఫ్ టి యు ఆంజనేయులు పౌల్ రాజు,అంజి ప్రదీప్ జమ్మిచేడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష పార్టీలు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ధర్నా..

జులై 20 (విజన్ ఆంధ్ర) కృష్ణ మండలంలో టై రోడ్ చౌరస్తాలో సోమవారం నమస్తే తెలంగాణ రిపోర్టర్ రాము, జిల్లా ఫోటోగ్రాఫర్ తహేర్ లపై దాడిని ఖండిస్తూ అఖిల నాయకులు చే ధర్నా నిర్వహించారు. . అక్రమ ఇసుక రవాణాపై జర్నలిస్టు రాసిన కథనాలు రాసినందుకు ఇసుకమాఫియా విలేకరిపై భౌతిక దాడి చేయడాని ఖండిస్తూ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కృష్ణ పోలీస్ స్టేషన్ గుడెబల్లూర్ పంచాయతీ పరిధిలోని టైరోడ్డు చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి. అఖిలపక్ష నాయకులు జిల్లా విలేకర్ల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పాత్రికేయులపై దాడికి పాల్పడిన దుండగులను మర్డర్ 307 అరెస్టు చేసి వారికి తగిన శిక్ష విధించాలని చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు . గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ ఇసుక వ్యాపారం జరుగుతున్న గత పాలకులు ప్రస్తుత పాలకులు రిపోర్టర్ల పైన దాడి చేస్తున్న ఇసుక మాఫియాను అరికట్టడంలో విఫలమయ్యారని సిపిఎం జిల్లా కార్యదర్శి టి నరసింహులు అన్నారు ఇసుక మాఫీ దాడి చేయడము చాలా సిగ్గుచేటు ఇది ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వ యంత్రాంగము పాలకులు చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు కండించారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు,

# దెలివరీ ఇవ్వబోతు.. వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ రూపంలో వచ్చి పడ్డ మృత్యువు!

# నర్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం

## - జెప్టో డెలివరీ బాయ్ దుర్మరణం

గండిపేట, జులై 20 (విజన్ ఆంధ్రా) : నిత్యం కష్టమర్లకు సకాలంలో సరుకులు అందించేందుకు వీధుల వెంట పరిగెత్తే ఒక యువకుడి ప్రయాణం రోడ్డు ప్రమాదం రూపంలో విషాదాంతమైంది. వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ రూపంలో వచ్చిన మృత్యువు పద్దెమ్మిదేళ్ల యువకుడి ప్రాణాలను బలిగొంది. ఈ విషాద సంఘటన నర్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ గోల్కొండ కిలా, ఫిల్ఖానా ప్రాంతానికి చెందిన రహమత్ అన్సారీ (19) తండ్రి మతీన్ అన్సారీ, ప్రముఖ ఆన్‌లైన్ గ్రాసరీ సంస్థ 'జెప్టో'లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం సంస్థకు సంబంధించిన ఆర్డర్లను డెలివరీ చేసేందుకు తన ఎలక్ట్రిక్ బైక్ (౦+ 08 దూ 6852) పై బయలుదేరాడు.

పుప్పాలగూడలోని పైప్‌లైన్ రోడ్డులో ఉన్న హీరో షోరూమ్ సమీపానికి చేరుకోగానే, వేగంగా వచ్చిన ఒక వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ (టా 07 ఖా 1772) అన్సారీ ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ తీవ్ర ప్రమాదంలో అన్సారీ బైక్‌పై నుంచి కిందపడి తీవ్రగాయాలపాలయ్యాడు.



రక్తమడుగులో పడి ఉన్న యువకుడిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం సమీపంలోని భూమి ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అతను మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు.

ఘటనా స్థలానికి చేరుకున్న నర్సింగి పోలీసులు పరిస్థితిని సమీక్షించి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు నర్సింగి పోలీసులు వెల్లడించారు. ఛిద్రమైన బైక్‌ను, అన్సారీ మృతదేహాన్ని చూసి అతని కుటుంబ సభ్యులు, తోటి డెలివరీ బాయ్స్ తీవ్ర విచారంలో మునిగిపోయారు.

# నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీ ఘటనలతో లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని అన్నారు.ఈ వ్యవహారానికి రాజకీయ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన ఈ పరిస్థితిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నించారు.దేశ యువతకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రధానమంత్రిపై ఉందన్నారు.విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

పెబ్బేరు జులై 20 (విజన్ ఆంధ్ర ) రాష్ట్రంలోని పలు పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ సబ్జెక్టులు బోధించడానికి అతిథి అధ్యాపక పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెబ్బేరు మహిళ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జయచంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్-02, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ -04, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్-03 ఇంగ్లీష్ -01మాథ్స్-01 ఫిజిక్స్-01 కెమిస్ట్రీ -01 చొప్పున మొత్తం 13 ఖాళీలు కలవు.



అభ్యర్థులు ఎం.ఏ, ఎమ్మెస్సీ, ఎంటెక్, బీటెక్ లేదా పీహెచ్డీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 23 గురువారం సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో దరఖాస్తు లు అందజేయాలన్నారు.
24వ తారీకు శుక్రవారం అభ్యర్థులు మౌఖిక పరీక్షకు అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక సెట్ ఇవతీశీఞ, రెండు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు తీసుకు రాగలరని తెలిపారు .
వివరాలకు 8096907523 నంబర్ ను సంప్రదించాలన్నారు.

# తనిఖీలు చేసినా చేవెళ్లలో రాజ్యమేలుతున్న ప్లాస్టిక్...

చేవెళ్ల, జూలై 20 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై కఠిన ఆదేశాలు జారీ చేసినా, చేవెళ్ల పట్టణంలో మాత్రం పరిస్థితి పూర్తిగా మారినట్లు కనిపించడం లేదు. ఇటీవల మున్సిపల్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జరిమానాలు కూడా విధించారు. అయినప్పటికీ ప్రధాన రహదారులు, కిరాణా దుకాణాలు, కూరగాయల మార్కెట్, టిఫిన్ సెంటర్లు, పండ్ల దుకాణాల్లో ప్లాస్టిక్ సంచుల వినియోగం యథావిధిగా కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. తనిఖీల సమయంలో మాత్రమే అప్రమత్తమవుతున్న కొందరు వ్యాపారులు, అనంతరం మళ్లీ ప్లాస్టిక్ సంచులనే వినియోగిస్తున్నారనే చర్చ స్థానికంగా సాగుతోంది. దీంతో ప్లాస్టిక్ నిషేధం అమలు ఎంతవరకు ఫలిస్తున్నదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుండగా, మరోవైపు నిషేధిత ప్లాస్టిక్ సంచులు బహిరంగంగా కనిపించడం ఆ చర్యల ప్రభావంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు డ్రైనేజీలు మూసుకుపోవడం, వర్షాకాలంలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం ఒకటి, రెండు రోజుల తనిఖీలతో కాకుండా నిరంతర పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా వస్త్ర, కాగిత సంచుల వినియోగంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్లాస్టిక్ నిషేధాన్ని క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు చేస్తారా? లేక తనిఖీలు, జరిమానాలకే పరిమితమవుతారా? అనే ప్రశ్నలకు రానున్న రోజుల్లో సమాధానం దొరకాల్సి ఉంది.



## పట్నంలో జన విజ్ఞాన వేదిక సంఘం సభ్యత్వ నమోదు

ఇబ్రహీంపట్నం, జూలై 20 (విజన్ ఆంధ్ర ) : జన విజ్ఞాన వేదిక సంఘాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని జన విజ్ఞాన వేదిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్మయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదులో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్మయ్య మాట్లాడుతూ... జన విజ్ఞాన వేదిక సంఘాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సంఘం బలోపేతానికి, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా సంక్షేమానికి సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు. జన విజ్ఞాన వేదిక సంఘానికి ప్రతి ఒక్కరూ అండదండలు ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో సంఘాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి, చైతన్యవంతం చేస్తామన్నారు. అనంతరం అడ్వకేట్ మిర్యాల జగన్ సంఘం యొక్క సభ్యత్వాన్ని తీసుకొని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా లిమ్స్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ దినేష్ ను కలిసి, సంఘం గురించి వివరించి, సంఘానికి సహాయ,సహకారాలు అందించాలని కోరారు. ఆశ్రిత మహిళా కళాశాలలో విద్యార్థులకు ప్రయోగాలు చేసి, విద్యార్థులను సరదాగా ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సత్యం, సీనియర్ నాయకులు నూతనగంటి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాశ్రమ ఆశాడి ఉత్సవాలకు రండి

**-సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందజేత**

**-ఆశ్రమ నిర్వాహక కార్య వర్గ సభ్యులు అప్పాల బావనంద శర్మ**

**-భావనందపూర్ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్**

మార్కుక్ విజన్ ఆంధ్ర జూలై 20 : తెలంగాణ పండరీపురంగా పేరుగాంచిన శ్రీ పాండురంగాశ్రమ 95 వ ఆశాడి ఉత్సవాలకు రావాలని సోమవారం నాడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే.హైమావతి కి ఆహ్వాన పత్రిక ను పాండురంగ ఆశ్రమ నిర్వాహక వర్గ సభ్యులు అప్పాల భావానంద శర్మ,భావానందపూర్ గ్రామ సర్పంచ్ నరిగే సత్యమ్మ రమేష్,పిఆర్టియు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ లు అందజేశారు.తెలంగాణ ప్రాంతంలో భక్తోత్సవంగా జరుగుతున్న పాండురంగ ఆశ్రమ ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ తప్పనిసరిగా రావాలని నిర్వాహకులు కోరగా కలెక్టర్ ఉత్సవాలకు విచ్చేసి స్వామివారి దర్శనానికి చేసుకుంటానని అన్నారని పాండురంగ ఆశ్రమ నిర్వాహక సభ్యులు తెలిపారు.



## పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి...

### తెలంగాణ రక్షణ సేన నాయకులు..



బోధన్, జూలై 20(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్‌లో గల మధుమాలాంచ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు జిల్లా నాయకులు మధుమాలాంచ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా తాగు నీరు అందించాలని కోరారు. పాఠశాల పరిసరాలలో చెత్త, మురుగు, ముండ్ల పొదలను వెంటనే తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రహరీ గోడతో పాటు మరిన్ని మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా కమిటీ సభ్యులు, ఆర్మూర్ ఇంచార్జి నవీన్ రెడ్డి, నాయకులు దొంతు ప్రవీణ్ కుమార్, రజాక్, శంకర్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్, శేఖర్ రాజు, సన్నీ గౌడ్ విద్యార్థి విభాగం నాయకులు నందు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి వినతులతో రావాలి

### –ఆర్డీఓ పార్థసింహారెడ్డి

చేవెళ్ల, జూలై 20 (విజన్ ఆంధ్ర) : ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసింహారెడ్డి కోరారు. సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతులు, అవసరమైన పత్రాలతో హాజరుకావాలని ఆయన సూచించారు. సోమవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించే వినతులను సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన పత్రాలతో ప్రజావాణికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ పార్థసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

**ఉస్మానియా యూనివర్సిటీ లో**

## రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం..

**-కేకే కమిటీని స్వాగతిస్తూ రేవంత్ రెడ్డి పై ప్రేమ యుద్ధం ఓయూ జేఏసీ ... -పిడమర్తి రవి**

తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని అదేవిధంగా ఉద్యమకారులకు పింఛన్ గుర్తింపు కార్డు ఇవ్వాలని ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థపాకులు పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించిన పిడమర్తి రవి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తించి ప్రభుత్వం కేకే కమిటీ వేయడానికి స్వాగతిస్తూ 250 గజం స్థలం వెంటనే కేటాయించాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ వేదికగా ఓయూ జేఏసీ నాయకులతో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించుకోవడం జరిగింది 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో పాల్గొన్నటువంటి ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసుకొని ఉద్యమ కార్యాచరణ ప్రకటించబోతున్నాం అని పిడమర్తి రవి గారు మాట్లాడడం జరిగింది. రాస వెంకట్, సాంబశివ గౌడ్, ఎండి రహీం.వేల్పుల కుమార్, మదిలేటి మధు,, దాత్రిక స్వప్న, రేష్మ, శంకర్ నాయక్, ఎండల ప్రదీప్,భైరు నాగరాజ్ గౌడ్, శ్రీశైలం గౌడ్, సంపత్ నాయక్, గద్దల అంజిబాబు, హిందోల్ రాథోడ్. తాండూరు శీను, సంజయ్ గౌడ్, అందే కృష్ణ, జాన్ దర్శన్, తోము నవీన్ యాదవ్, కత్తి సైదులు, స్పోర్ట్స్ ప్రవీణ్, అల్లుడు జగన్,తెలంగాణ సంపత్.పాలమూరు యూనివర్సిటీ బ్రహ్మం, బొరెల్లి సురేష్ నాచ శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్, రామగళ్ళ సుందర్, మొగిలిగిద్ద ప్రసాద్, తీగల శ్యామ్, శ్రీశైలం శ్రీకాంత్ తెలుగు యూనివర్సిటీ మంచాల మహేష్

## స్నేహితుడి ఇంట్లో వ్యక్తి ఆత్మహత్య

రాజోలి జూలై 20 (విజన్ ఆంధ్ర) ?జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ లోని రాయదుర్గానికి చెందిన సత్యనారాయణ ఆదివారం రాత్రి రాజోలిలోని స్నేహితుడు గోపి ఇంటికి వచ్చాడు. సోమవారం తెల్లవారుజామున ఇంటి బయటి వరండాలో చీరతో పైపులకు ఉ రివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీమ్‌తో ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..



## ప్రజావాణిలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యం

మేడ్చల్--మల్కాజిగిరి ఐడీఓసీలో 84 అర్జీలు స్వీకరణ

-జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహణ

-ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు పంపాలని అధికారులకు ఆదేశం

-అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టమైన సూచన

-ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపు

-ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందించాలని అధికారులకు దిశానిర్దేశం

కుత్బుల్లాపూర్, జులై 20 (విజన్ ఆంధ్ర); ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమం సోమవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఐఏఎస్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) మాలతితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సమస్యలు, వినతిపత్రాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ ప్రజావాణిలో మొత్తం 84 అర్జీలు నమోదు కాగా, ప్రతి వినతిని కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## చౌటకూర్ మండలంలో గొర్రెలు, మేకలకు పీపీఆర్ నిరోధక టీకాల కార్యక్రమం

చౌటకూర్, జులై 20 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల పరిధిలోని చక్రియాల, శివంపేట గ్రామాల్లో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు పీపీఆర్ (పెస్ట్ డెస్ పెటిట్స్ రూమినెంట్స్) వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 400 గొర్రెలు, 20 మేకలకు పీపీఆర్ టీకాలు వేశారు.ప్రాథమిక పశువైద్యాధికారి డా. విశాల్ కుమార్ మాట్లాడుతూ, పీపీఆర్ వ్యాధి నుంచి గొర్రెలు, మేకలను రక్షించేందుకు ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. వ్యాధుల నివారణలో టీకాలు అత్యంత కీలకమని, పశుపోషకులు పశువైద్య శాఖ నిర్వహించే టీకాల కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ ప్రభాకర్, కార్యాలయ సబార్డినేట్ సంగయ్యతో పాటు గ్రామాల రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.



# మా ఊరికి దారి ఏది...

**- రహదారి సౌకర్యం కోసం జాయింట్ కలెక్టర్ ను కలిసి గోడు విన్నవించుకున్న రాళ్ళాపురం ఆదివాసి గిరిజనులు**



చర్ల జూలై 20 (విజన్ ఆంధ్ర): చర్ల మండలం రాళ్ళాపురం గిరిజనుల ఆర్తనాదం ప్రజావాణిలో అధికారుల దృష్టికి వెళ్ళింది, దశాబ్దాలుగా కనీస సౌకర్యాలకు నోచుకోక, బాహ్య ప్రపంచానికి దూరంగా దుర్భర జీవితాన్ని గడుపుతున్న రాళ్ళాపురం గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోసం గళమెత్తారు, యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ సారథ్యంలో బాధితులు ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ ను కలిసి తమ ఆవేదనను విన్నవించుకున్నారు

గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అత్యవసర సమయంలో వైద్యం అందక, గర్భిణీలు మరియు రోగులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అడవి మార్గం గుండా మూడు నాలుగు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది, మా ఊరు నుంచి బయటికి రావడానికి దారేది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు, ముఖ్యంగా వర్షాకాలంలో ఈ మార్గం మరింత ప్రమాదకరంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు

గిరిజనుల దీనగాథను సానుభూతితో విన్న జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ సానుకూలంగా స్పందించారు, గ్రామానికి అవసరమైన విద్య, వైద్యం మరియు రవాణా సౌకర్యాలను కల్పించే దిశగా సంబంధిత అధికారులతో చర్చిస్తానని, సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు , ఈ కార్యక్రమంలో ముస్కి ప్రవీణ్, ముస్కి రాజయ్య, మడకం చిరంజీవి, ముస్కి బాలరాజు, మడకం ఇడమయ్య, మడివి చుక్కయ్య, సోడి సంతోష్, ఉంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో అఖండ రుద్రాభిషేకం...

బోధన్,జులై 20 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని బ్రాహ్మణగల్లిలో ఉన్న శ్రీ దక్షిణముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం ప్రారంభమైన 72 గంటల అఖండ రుద్రాభిషేక మహోత్సవంలో ఉదయం నుంచే ప్రత్యేక అభిషేకాలు, రుద్రపారాయణం, మహామంగళహారతులు, విశేష పూజలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవాన్ని రాష్ట్రంలో, దేశంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని సంకల్పిస్తూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, రుద్రపారాయణం, పూజా కార్యక్రమాలను బోధన్ బ్రాహ్మణ సేవా సమాజ్, వీడీసీ పట్టణ అభివృద్ధి కమిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు నిరంతరాయంగా అఖండ రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులు భక్తి పారవశ్యంలో పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణ, వేదఘోషలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. వీడీసీ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి శ్రీను, బ్రాహ్మణ సేవా సమాజ్ అధ్యక్షులు ప్రవీణ్ మహారాజ్, గౌరవ అధ్యక్షులు వినోద్ పట్వారి, ప్రధాన కార్యదర్శి ఉమానంద్ వైద్య, ఆలయ అర్చకులు రాము మహారాజ్ తో పాటు కార్యవర్గ సభ్యులు మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా పవిత్ర అఖండ రుద్రాభిషేక మహోత్సవంలో పాల్గొని శ్రీ దక్షిణముఖి ఆంజనేయ స్వామివారి అనుగ్రహం పొందాలని నిర్వాహకులు భక్తులకు పిలుపునిచ్చారు.



## స్పందించిన ITDA PO , RCO

**-కారం విద్యా శరణ్యకు సీటు కేటాయించిన అధికారులు**

**-ఆదివాసి సంఘ నాయకుల దృష్టికి రాగానే సమస్యకు పరిష్కారం..**

జులై 21 మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా// అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన దివ్యాంగ విద్యార్థిని "కారం విద్యా శరణ్య" పదో తరగతిలో 505 మార్కులు సాధించి వైరా గిరిజన గురుకులంలో ఇంటర్ మొదటి సంవత్సరం సీటు సాధించింది. కానీ, కాలేజీ హాస్టల్‌లో దివ్యాంగులకు తగిన మౌలిక సదుపాయాలు లేవనే సాకుతో కాలేజీ ప్రిన్సిపాల్ మాధవి లత అడ్మిషన్ నిరాకరించడంతో కుటుంబ సభ్యులు విద్యార్థిని తీవ్ర ఆవేదన గురైె నేపథ్యంలో, ఆదివాసి సంఘ నాయకుల వెంటనే స్పందించి,గూూ గారితో మరియు =జూ గారితో మాట్లాడిన పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర ,+గూూ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్,కాకా శివశంకర వరప్రసాద్ పాల్వంచ (జువీ=గూ కొత్తగూడెం) బైపిసి గ్రూప్ సీట్ కేటాయించారు విద్యార్థిని తల్లిదండ్రులు సంతోషంతో మాకు సహకరించినందుకు ఆదివాసి నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి విద్యార్థుల సమస్యలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఉన్నత పై స్థాయి చదువులు బాగా చదవాలని ఆకాంక్షిస్తూ ప్రజా సమస్యల పోరాటంలో నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి నాయకులు వర్స వినోద్ కుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు కారం వెంకటేశ్వర్లు.

## సమృద్ధిగా వర్షాలు కురవాలని వరుణ యాగం.

**--పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.**

తాండూరు, జులై 20 (విజన్ ఆంధ్ర): సమృద్ధిగా వర్షాలు కురవాలని తాండూరు ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నెహ్రూ గంజ్ ఆవరణలో అసోసియేషన్ ఆధ్వర్యంలో శివలింగాలకు రుద్రాభిషేకం, జలాభిషేకం, పంచసూక్త హోమం సహిత వరుణ యాగం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, ఎస్ఐఆర్ కన్వీనర్ కరణం పురుషోత్తంరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి తదితరులు హాజరై శివునికి పూజలు నిర్వహించారు.అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పంజుగుల విఠల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, తాండూరు మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, సర్పంచ్ పాండురంగా రెడ్డి, కౌన్సిలర్లు నవీనా, సుప్రీతా, నాగలక్ష్మి, సురేష్ నాయక్, నాయకులు వరాల శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ గౌడ్, కరుణాకర్ పటేల్, మహేశ్వర్ రెడ్డి, చందు ముదిరాజ్, చెన్నారెడ్డి, అనంతరెడ్డి, రమేష్ గౌడ్, భీమ్ రెడ్డి, తదితరులు కూడా యాగంలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, వ్యాపారులు అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయం అభివృద్ధి చెందాలని, ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతిని ధులు, వ్యాపారులు, రైతులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎమ్మెల్యేకు వినతి



పరిగి, జూలై 20(విజన్ ఆంధ్ర ): కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్ ) వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ పరిగి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డికి నాయకులు వినతి పత్రం అందజేశారు. ?సోమవారం పరిగిలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, మరియు రాష్ట్ర నాయకులు కె.యం.చంద్రకాంత్, మేనపవన్, మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా ప్రతి నెలా ఉద్యోగులు, ప్రభుత్వం అందించే 10 శాతం కంట్రిబ్యూషన్ సొమ్ము రూపంలో సుమారు 200 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి మిగులుతాయని ఆయన గణాంకాలతో వివరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి (సీఎం) దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్తానని, అంతేకాకుండా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక నోట్ ద్వారా ఈ అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని ఎమ్మెల్యే ఉద్యోగ బృందానికి భరోసా ఇచ్చారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు నాయకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తాడిచర్ల ప్రజల ప్రేమాభిమానాలు మరువలేనివి

**- జెఎల్ఎం మహేందర్‌రావు**



మల్హర్ , జూలై 20 విజన్ ఆంధ్ర : గత ఐదేళ్లుగా తాడిచర్ల గ్రామ ప్రజలు నాపై చూపిన ఆదరణ, ప్రేమాభిమానాలు నా గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని జెఎల్ఎం మహేందర్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వ బదిలీలపై ఆయన ఇక్కడి నుంచి భూపాలపల్లికి బదిలీ పై వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడిచర్లలో తన ఐదేళ్ల విధి నిర్వహణలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని పెద్దలు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువత, మరియు విద్యుత్ వినియోగదారులు తనకు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఐదేళ్ల కాలంలో విధి నిర్వహణలో ఏవైనా చిన్నపాటి పొరపాట్లు జరిగి ఉంటే.. పెద్ద మనసుతో మన్నించాలని ఆయన కోరారు. తాడిచర్ల ప్రజలు తనపై చూపిన మమకారం ఎప్పటికీ గుర్తుంటుందని మహేందర్‌రావు పేర్కొన్నారు.

## పీచరలో జాతీయ కీటక నియంత్రణ కార్యక్రమం

నిర్మల్. జూలై 20. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం పీచర గ్రామంలో జాతీయ కీటక జనిత నియంత్రణ విభాగంలో భాగంగా, వర్షాల నేపథ్యంలో గ్రామంలో అంటువ్యాధులు , మరియు దోమల వల్ల వచ్చే జ్వరాల గురించి వివరిస్తూ మురికి కాలువలు శుభ్రం చేయించారు ఇంటి పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూని అరికట్టే విధంగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఆరోగ్య సహాయకులు శివకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ముందస్తుగా బయోటెక్ స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిప్పని రాజేశ్వర్, ఆరోగ్య కార్యకర్త వనజ, ఆశ సునీత, పంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్ పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

చేవెళ్ల, జూలై 20 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్లలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్ కాంచనాలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'చరిత్ర, వాణిజ్యం, కంప్యూటర్ సైన్స్' విభాగాల్లో నియామకాలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ ఉత్తీర్ణతతో పాటు సాధారణ వర్గ అభ్యర్థులు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధించి ఉండాలని వివరించారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులు, ఇతర అవసరమైన పత్రాలతో కలిసి ఈ నెల 22వ తేదీలోగా కార్యాలయ వేళల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్లలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు. ఎంపిక ప్రక్రియకు సంబంధించిన వివరాలు కళాశాల కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.



## అక్రమ నిర్మాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు

**- పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి**

మల్హర్, జూలై 20 విజన్ ఆంధ్ర :తాడిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ హెచ్చరించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నిర్మాణాలు జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు శాంత్రజపల్లి గ్రామ ప్రజలకు అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ

**సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాకాల శ్యాంసుందర్ గౌడ్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూలై 19 : గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గం జిల్లా, మండల, గ్రామ కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్న నేపథ్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన పాకాల శ్యాంసుందర్ గౌడ్ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నాయకులు మాట్లాడుతూ గౌడ గీత కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంలో శ్యాంసుందర్ గౌడ్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.నియామకంపై స్పందించిన పాకాల శ్యాంసుందర్ గౌడ్, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవేణి నర్స గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల సిద్ది రాములు గౌడ్తో పాటు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలోని గౌడ గీత కార్మికుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం సంస్థ సిద్ధాంతాలకు అనుగుణంగా అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. అలాగే సంస్థను జిల్లాలో మరింత బలోపేతం చేసి, రాష్ట్ర కమిటీ ఆశయాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ తర్వాతే జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాలి

## కంటం కలిమ్... ఇంచార్జి...

**- నందిపేట్ మరియు డొంకేశ్వర్ మండలాల వికలాంగుల కమిటీ** నిజామాబాద్ జిల్లా20: (విజన్ ఆంధ్ర ) సోమవారం వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలను నిర్వహించాలని నిజామాబాదు జిల్లా వికలాంగుల ఇంచార్జి "కంటం కలిమ్ "డిమాండ్ చేశారు. నందిపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన నందిపేట్, డొంకేశ్వర్ మండలాల వికలాంగుల ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినా అసెంబ్లీలో వికలాంగుల సమస్యలపై సమగ్ర చర్చ జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ ప్రజాప్రతినిధులు వికలాంగుల సమస్యలను చట్టసభల్లో సమర్థంగా ప్రస్తావించకపోవడం వల్ల వారి హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన కీలక



అంశాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు.?అందువల్ల వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించి, చట్టసభల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని "కంటం కలిమ్"రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన డిమాండ్ చేశారు. వికలాంగుల సామాజిక భద్రతా పెన్షన్‌ను రూ. 6,000 లకు పెంచడం,ఆంధ్రప్రదేశ్ లో లాగా ఆర్టీసీ బస్సుల్లో 100 శాతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం,ప్రస్తుతం ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయడం, వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడం, వికలాంగుల హక్కుల చట్టం--2016ను సమర్థంగా అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న కొత్త పింఛన్లను మంజూరు చేయడం వంటి డిమాండ్లను నెరవేర్చాలని"కంటం కలిమ్" కోరారు.?అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో ఒక మహిళా వికలాంగురాలు, ఒక పురుష వికలాంగుడికి కో–ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని, రాష్ట్ర మంత్రివర్గంలో వికలాంగులకు ప్రాతినిధ్యం ఇచ్చి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుడినే మంత్రిగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించి, ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేసి రాజ్యాధికారంలో వికలాంగుల వాటాను ఖరారు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పైన వ్యతిరేకం గా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని "కంటం కలిమ్" హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మంది వికలాంగులతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌ను ముట్టడిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో నందిపేట్ మండల వికలాంగుల అధ్యక్షురాలు "సంగోళ్ల లక్ష్మి ", డొంకేశ్వర్ మండల అధ్యక్షులు "జంభూమేశ్వర్", కోశాధికారి "పెద్దగొండ సాగర్ ", "హనుమంత్ రెడ్డి",మురళి, ఇరు మండలాల గ్రామాల నుండి వికలాంగుల సభ్యులు పాల్గొన్నారు...

# ఆపదలో ఉన్నవారికి వైద్య అప్పన్న హస్తం వైద్య ఖర్చులకు మరో ఇద్దరికీ మేవా ఆర్థికసాయం

బూర్గంపాడు మండల ప్రతినిధి జూలై 20 (విజన్ ఆంధ్ర ) : బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్(మేవా) వెల్ఫేర్ సొసైటీ. ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన ఇద్దరికీ వైద్య ఖర్చులకోసం 20000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతున్న యండి. మహుముద్దీన్ ఖాన్ అనే కాంట్రాక్ట్ కార్మికుడు కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ భద్రాచలం మోహన్ రావు హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు మేవా కమిటీని సంప్రదించగా కమిటీ నిర్ణయం మేరకు మహుముద్దీన్ ఖాన్ కు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

అదేవిధంగా మండల పరిధిలోని కోయగూడెం పంచాయతీ చెందిన షేక్ యాకుబ్ ప్రమాదవశాత్తు కింద జారి పడటంతో అనారోగ్యంతో బాధపడుతూన్నాడు వైద్యం చేయించుకుంటున్నారు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించి మేవా కమిటీ తరపున వారికి కూడా 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా మేవా ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఇందులో భాగస్వామి అయిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నరు మహుముద్దీన్ ఖాన్ మరియు యాకుబ్ గారి ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా. ప్రధాన కార్యదర్శి జహీర్ భాషా. సోహెల్ పాషా. సైదుద్దీన్. అక్బర్. అబ్దుల్ సలీం.అజీజ్. ఉస్మాన్. తదితరులు పాల్గొన్నారు



# రోడ్డుపై కేజీవీల్స్ ట్రాక్టర్...

**- అధికారులు చూసినా నో రియాక్షన్ !**

**- సుల్తాన్‌పూర్--బొమ్మరెడ్డిగూడెం రహదారి దెబ్బతింటోంది**

**- భారీ లోడుతో కేజ్ వీల్ ట్రాక్టర్ల రాకపోకలను అరికట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

చౌటకూర్, జూలై 20 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్--బొమ్మరెడ్డిగూడెం గ్రామాలను అనుసంధానించే డాంబర్ రహదారి భారీ లోడుతో సంచరిస్తున్న కేజీ వీల్ ట్రాక్టర్ల రాకపోకల కారణంగా తీవ్రంగా దెబ్బతింటోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న భారీ వాహనాల రాకపోకలతో రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఇప్పటికే దెబ్బతిన్న రహదారి మరింత అధ్వాన్నంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. కురిసే వర్షాలకు గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాటి లోతు గుర్తించలేక ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వారికి ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక బరువుతో నిత్యం సంచరిస్తున్న ట్రాక్టర్ల వల్ల రహదారి ఆయుష్షు తగ్గిపోతోందని, ప్రభుత్వ నిధులతో నిర్మించిన రహదారి కొద్ది కాలంలోనే దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోందని గ్రామస్తులు పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు పరిస్థితిని పరిశీలించి, అధిక లోడుతో వెళ్లే ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సుల్తాన్‌పూర్--బొమ్మరెడ్డిగూడెం రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి, భారీ లోడుతో తిరిగే ట్రాక్టర్ల రాకపోకలను నియంత్రించాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.

# గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలి...

**- మండల విద్యాధికారి నాగయ్య.. ...**

బోధన్, జులై (విజన్ ఆంధ్ర) : ఒకటి నుండి ఐదవ తరగతి విద్యార్థుల అభ్యసనా ఫలితాలను మెరుగుపరిచే లక్ష్యంతో బోధన్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ అంశంపై మూడు రోజుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆజాం గంజ్ లో ప్రారంభించినట్లు మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు. ఈ శిక్షణలో మొత్తం 51 మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని, శిక్షణలో నేర్చుకున్న బోధనా పద్ధతులు, వినూత్న విధానాలు నైపుణ్యాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి నాగయ్య సూచించారు. ఈ సందర్భంగా జిల్లా డి.ఆర్.పీలుగా విచ్చేసిన శ్రీనివాస్




రెడ్డి, రాజేష్ ఉపాధ్యాయులకు గణిత బోధనలో మేలుకొలుపు వ్యూహాలు, భాషా అభ్యాసంలో పరిపూర్ణత సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పిస్తూ విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు సంజీవ్, ప్రీతి, సందీప్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆజంగంజ్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు చక్రవర్తి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నగేష్, సీఆర్‌పీలు విజయ్, యూసుఫ్, పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొంటున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిగిలో 'సిపిఎస్' ఉద్యోగుల జనజాగరణ యాత్రకు ఘన స్వాగతం

**- షేర్ మార్కెట్ పాలవుతున్న ఉద్యోగుల సొమ్ము: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్ ఆవేదన**

**- ఆగస్టు 23న 'చలో హైదరాబాద్' బహిరంగ సభను విజయవంతం చేయాలి**

పరిగి, జూలై 20(విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్ సిపిఎస్ ఈయూ) ఆధ్వర్యంలో చేపట్టిన "జనజాగరణ యాత్ర" సోమవారం వికారాబాద్ జిల్లాలోని పరిగి అసెంబ్లీ నియోజకవర్గానికి చేరుకుంది. పరిగికి చేరుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ ,రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ ,పవన్,మల్లికార్జున్ ,చంద్ర కాంత్ లను జిల్లా కమిటీ అధ్యక్షులు పట్నం రాఘవేందర్, జిల్లా కోశాధికారి నరేందర్, విజయేందర్, అనిల్ ఐు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది,ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం కొడంగల్ చౌరస్తా నుండి నస్కాల్ చౌరస్తా వరకు "వి వాంట్ ఓపిఎస్", "పాత పెన్షనే మా హక్కు" అంటూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం అక్కడ కార్నర్ మీటింగ్ రహదారి సభ ఏర్పాటు చేశారు.

-యుద్ధాల ప్రభావంతో రూ.1800 కోట్లు షేర్ మార్కెట్ పాలు .!!

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్ మాట్లాడుతూ, గత 22 ఏళ్లుగా సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రమైన సామాజిక అభద్రతతో బతుకుతున్నారని, రిటైర్ అయిన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రిటైర్మెంట్ అయిన వారి సంఖ్య 5,000 దాటినా, ఎవరికీ పెన్షన్ రూ. 5,000 దాటడం లేదని పేర్కొన్నారు. ?"ప్రభుత్వం ఇచ్చే వాటా, ఉద్యోగుల జీతాల నుండి కట్ చేసే సొమ్ము రెండింటినీ ప్రాన్ (ఆాూచీ) అకౌంట్ ద్వారా షేర్ మార్కెట్లో పెట్టడం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల ఇజ్రాయిల్, ఇరాన్, అమెరికా యుద్ధాల ప్రభావంతో షేర్ మార్కెట్ కుప్పకూలి, రాష్ట్ర ప్రభుత్వం మరియు ఉద్యోగులకు చెందిన దాదాపు రూ. 1,800 కోట్ల నిధులు ఆవిరైపోయాయి" అని శ్రీకాంత్ వివరించారు.

-ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ూూూ) పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్, అలాగే గతంలో జార్ఖండ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని తెచ్చినట్లుగానే తెలంగాణలోనూ తక్షణమే అమలు చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ మాట్లాడుతూ.. సిపిఎస్ రద్దయ్యే వరకు తమ పోరాటం విశ్రమించదని స్పష్టం చేశారు.

-ఆగస్టు 23న చలో హైదరాబాద్

-రాష్ట్రంలోని 2.6 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం ఆగస్టు 23న నిర్వహించబోయే 'చలో హైదరాబాద్' భారీ బహిరంగ సభకు అందరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా నుండి సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ కుటుంబాలతో సహా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కల్వాల శ్రీకాంత్ కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, జిల్లా పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తంగడపల్లి లో జీబీఆర్ క్రికెట్ టోర్నమెంట్

**- క్రీడాస్ఫూర్తితో యువత ముందుకు సాగాలి: సీఐ భూపాల్ శ్రీధర్**

చేవెళ్ల, జూలై 20 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామంలో నిర్వహించిన జీబీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో యువత క్రీడలను అలవాటు చేసుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. గొల్లగూడెం సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఐదు జట్లు హోరాహోరీగా పోటీపడ్డాయి. ప్రథమ స్థానంలో నిలిచిన షౌకత్ జట్టుకు రూ.15 వేల నగదు బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన నరేందర్ జట్టుకు రూ.10 వేల నగదు బహుమతిని సీఐ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. టోర్నమెంట్ విజయవంతానికి కృషి చేసిన నిర్వాహకులను, పాల్గొన్న క్రీడాకారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు గొల్లగూడెం సుధీర్ రెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ పామేన రాములు, ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు, నాయకులు, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ పై సమీక్షా సమావేశం

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. వెంకట్రాములు

పరిగి, జూలై 20(విజన్ ఆంధ్ర ): పరిగి మండలం పోల్కంపల్లి, మాదారం, పేట మాదారం గ్రామాలను సోమవారం పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. వెంకట్రాములు సందర్శించి ఆయా గ్రామాల బిఎల్వో, బిఎల్ఎ లతో ఎస్ఐఆర్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ను త్వరితగతిన 100 శాతం పూర్తి చెయ్యాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, మరణించిన, వలస వెళ్లిన వారి ఓట్లను, రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్న వారి ఓట్లను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజా పుల్లారెడ్డి, రాంచెంద్రయ్య, శివరామకృష్ణ, ఎస్ఐఆర్ రూట్ సూపర్వైజర్ బసిరెడ్డిపల్లి రాంచెందర్, బిఎల్వోలు రామచంద్ర రెడ్డి, కవిత, బిఎల్ఎ వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా భవనానికి భూమి పూజ



పరిగి, జూలై 20(విజన్ ఆంధ్ర ): పరిగి మండలం బసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మంజుల శ్రీశైలం ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘం భవనానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్థానిక శాసనసభ్యుడు డాక్టర్. టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ బి. పరశురాంరెడ్డి, పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. వెంకట్ రాములుతో కలిసి డ్వాక్రా భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో డ్వాక్రా భవనాలు లేని గ్రామ పంచాయతీలకు డ్వాక్రా భవనాలను పరిగి ఎమ్మెల్యే మంజూరు చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డ్వాక్రా భవనాలకు భూమి పూజ చేసి త్వరగా నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. ఆలస్యం చేస్తే మంజూరు అయినా భవనాలు రద్దు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్రయ్య, బుగ్గన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

పరిగి, జూలై 20(విజన్ ఆంధ్ర ): పరిగి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన మంగలి మణెమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. టి. రామ్మోహన్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1లక్ష 60 వేల విలువ గల చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాములు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహేష్ ముదిరాజ్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గ శాసనసభ్యుడు రామ్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో ప్రజల కోసం పాటు పడుతున్న ప్రజా నాయకుడని అన్నారు. బాధిత కుటుంబం ఎమ్మెల్యేకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## -నూతన బోధనా విధానాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

### ఎంఈఓ అశోక్

మర్పల్లి, జూలై 20 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని సోమవారం మండల విద్యాధికారి అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యారంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన బోధనా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయులు వృత్యాంతర శిక్షణ ద్వారా నేర్చుకుని, వాటిని తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేదవ్రత్, కల్కోడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్, రిసోర్స్ పర్సన్లు కేశవులు, రమేష్, రవి, పవన్ కుమార్, సీఆర్పీ మల్లేశం, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు కృషి చేయాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## మాలపల్లిలో వాతావరణ అనుకూల వ్యవసాయంపై రైతులకు అవగాహన



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూలై 20 : వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు స్థిరమైన, పర్యావరణహిత సాగు పద్ధతులను అవలంబించాలని వరాహ క్లైమేట్ ఎగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో సంస్థ ఆధ్వర్యంలో రైతులకు వాతావరణ అనుకూల వ్యవసాయం, కార్బన్ క్రెడిట్ అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలత, కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వెన్న రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెన్న రాజు మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావంతో వ్యవసాయ రంగం సవాళ్లను ఎదుర్కొంటోందని, రైతులు ఆధునిక, పర్యావరణహిత సాగు విధానాలను అవలంబించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు నీటి వినియోగాన్ని తగ్గించి సాగు ఖర్చులను నియంత్రించవచ్చని అన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతికత, భవిష్యత్తు అవకాశాలపై అవగాహన పెంచి ఆదాయ వృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. వరాహ క్లైమేట్ ఎగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు మాట్లాడుతూ పంట అవశేషాల నిర్వహణ, సేంద్రియ పదార్థాల వినియోగం, నీటి సంరక్షణ, చెట్ల పెంపకం వంటి పర్యావరణహిత పద్ధతులను పాటించడం ద్వారా నేల సారం మెరుగుపడి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చని వివరించారు. అలాగే కార్బన్ క్రెడిట్కు సంబంధించిన ప్రాథమిక అవగాహన, అర్హత ప్రమాణాలు, నమోదు విధానం, భవిష్యత్తులో లభించే అవకాశాలపై రైతులకు వివరించారు. ఏ ప్రాజెక్టు లేదా ఒప్పందంలో చేరే ముందు నిబంధనలను పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరాహ క్లైమేట్ ఎగ్ ప్రైవేట్ లిమిటెడ్ రాష్ట్ర ఇన్చార్జి పల్లె వెంకటేష్ గౌడ్, ఢిల్లీ మేనేజర్ దేవాన్ష్, ప్రతినిధి దేవాన్, హుస్నాబాద్ ఫీల్డ్ కోఆర్డినేటర్ చిట్యాల ఇసాక్, వార్డు సభ్యులు సొల్లు రజినీకాంత్, బత్తుల వీరస్వామి, బత్తుల కవితతో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు తమ వివరాలను నమోదు చేసుకుని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## 22వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన చైర్పర్సన్ దావ స్వాతి



బెల్లంపల్లి, జూలై 20 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో యుఐడిఎఫ్ నిధులు రూ.15 లక్షలతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేందుకు దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పీక ఎల్లబాయ్, కౌన్సిలర్ జంగం కల్పన, కాంగ్రెస్ నాయకులు దావరమేష్,మాజీ కౌన్సిలర్ నీలీ కృష్ణ , నాయకులు ఎండి గౌస్, , పీక లక్ష్మణ్, కంకటి శ్రీనివాస్, తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పుష్కరఘాట్ ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ



లక్షెట్టిపేట జూలై,20 (విజన్ ఆంధ్ర ) పట్టణంలోని గోదావరి వద్ద వచ్చే ఏడాది ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న పుష్కరాల ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ భాస్కర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అంతే కాకుండా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. సాధ్యమైనంత మేరకు పార్కింగ్ స్థలాన్ని గోదావరికి కాస్త దూరంలో ఉంచాలని తహసీల్దార్ దిలీప్ కుమార్ తో చర్చించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎలాంటి క్రైమ్ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు. పుష్కరాల ఏర్పాట్లపై పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పరిశీలనలో డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,తహసీల్దార్ దిలీప్ కుమార్,సీ ఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



లక్షెట్టిపేట జూలై,20(విజన్ ఆంధ్ర) మున్సిపాలిటీ పరిధిలోని గంపలపల్లికి చెందిన రాందేని రాకేష్ (25) అనే యువకుడు కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, మృతునికి గత ఏడాది క్రితం ఇదే ప్రాంతానికి చెందిన తన మేన మరదలు కావ్యతో వివాహమైందన్నారు. మృతునికి నిన్న ఉదయం ఇంట్లో తన భార్యతో చిన్న గొడవ జరగడంతో తన భార్య వాళ్ళ తండ్రిని పిలిపించుకుని పుట్టింటికి వెళ్ళిపోయిందన్నారు. భార్య చిన్నపాటి గొడవకే తండ్రిని పిలిపించుకొని వెళ్లిపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన రాకేష్ ఇంట్లో ఉన్న పంటకు పిచికారీ చేసే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు రాకేష్ ను లక్షెట్టిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. మృతుని తండ్రి భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వర్షాభావ పరిస్థితులు –ఎల్ నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం..

కుకునూరుపల్లి, జులై 20,విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలో సోమవారం వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ అలీ ఆధ్వర్యంలో రైతు వేదికలో మండల సర్పంచ్ లతో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు – ఎల్ ని నో ప్రభావం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత వానకాలం లో సాగు చేయవలసిన పంటలు తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణం సాగు చేయాలన్నారు. జొన్న, సజ్జ, అపరాలు, నువ్వులు, ఆముదం, రాగులు సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి నాగభూషణం, మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు, మిషన్ భగీరథ ఏఈ తిరుమల్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ ఆదర్శ, అగ్రికల్చర్ అధికారి కౌసల్య, మెడికల్ ఆఫీసర్ అఖిల, మండల విద్యా శాఖ అధికారి బచ్చలి సత్తయ్య, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఆకుల భద్రప్ప వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన సబితారెడ్డి, కార్తీక్ రెడ్డి

చేవెళ్ల, జూలై 20 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తన ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి బూత్ స్థాయి అధికారికి అందజేశారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కూడా తన ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి బూత్ స్థాయి అధికారికి సమర్పించారు. అనంతరం వారు గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిని పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి ఎన్యుమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి గడువులోగా సమర్పించాలని, ఓటరు జాబితాలో పేరు, వివరాలు సక్రమంగా నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, కౌకుంట్ల సర్పంచ్ బాల్లపల్లి మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ గౌడ్, అంతారం మాజీ సర్పంచ్ సులోచనాఅంజన్‌గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సీహెచ్.రాము, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో డిజిటల్ క్లాసులు ప్రారంభం

టేక్మాల్ జులై 20 విజన్ ఆంధ్ర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యా బోధన అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ తరగతులను ప్రారంభించింది. టేక్మాల్ గిరిజన సంక్షేమ ఆశ్రమం పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో 9వ 10వ తరగతులకు ఏర్పాటుచేసిన ఆన్లైన్ డిజిటల్ క్లాసులను స్థానిక తహసీల్దార్ తులసీరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ... ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పాఠశాలకు రెండు టీవీలు అందజేయడం జరిగిందన్ని . ఈ డిజిటల్ తరగతుల వల్ల విద్యార్థులకు ఆధునిక సాంకేతికత ఆడియో వీడియో సులభమైన అభ్యాసం కష్టమైన సైన్స్ మ్యాథమెటిక్స్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులను దృశ్యాల ద్వారా సులభంగా అర్థం చేసుకోగలుగుతారని అన్నారు. నాణ్యమైన విద్య మారుమూల ప్రాంతాల్లోని గిరిజన విద్యార్థులకు కూడా డిజిటల్ విద్యను అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం



చేపడుతుందన్నారు. అనంతరం తహసిల్దార్ పాఠశాల వసతి గృహాన్ని మధ్యాహ్న భోజనం ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య టీచర్లు సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి సాధ్యం

**-పారిశుధ్యం, భూగర్భ జలాల పరిరక్షణ, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన**

**-మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఎంపీడీవో శాంతమ్మ పిలుపు**

మర్పల్లి జులై 20 (విజన్ ఆంధ్ర): గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత, భూగర్భ జలాల పరిరక్షణలో మహిళల పాత్ర కీలకమని ఎంపీడీవో శాంతమ్మ అన్నారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న ఆమె మండలంలోని వివిధ గ్రామాల మహిళా సమాఖ్య సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని, పారిశుధ్య కార్యక్రమాల్లో మహిళలు ముందుండి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని, తాగునీటిని తప్పనిసరిగా మరిగించి, వడకట్టి వినియోగించాలని సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పారిశుధ్యంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు దోహదపడుతుందని తెలిపారు.

ప్రభుత్వం చేపట్టిన "ఇంటికి ఒక ఇంకుడు గుంత -- ఊరుకు ఒక ఊట కుంట -- పంటకు ఒక పంటకుంట" కార్యక్రమాన్ని ప్రజల



భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కోరారు. ప్రతి బోరు వద్ద రీచార్జ్ పిట్ నిర్మాణం చేపట్టి భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమాలను ఇంటింటికి చేరవేసి ప్రజల్లో అవగాహన కల్పించడంలో మహిళా సమాఖ్య సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎస్ఐఆర్ కార్యక్రమంపై కూడా మహిళలకు అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ దరఖాస్తులను సేకరించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయించి, మండల పురోగతి శాతాన్ని పెంచేందుకు మహిళా సమాఖ్య సభ్యులు తమ వంతు సహకారం అందించాలని ఎంపీడీవో శాంతమ్మ కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం సమ్మయ్య, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, ప్రతినిధులు, గ్రామ సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సారపాక మేజర్ గ్రామపంచాయతీలో నాలుగో వార్డులో అంగన్వాడి కేంద్రం,పి హెచ్ సి ఏర్పాటు చేయాలి

బూర్గంపాడు మండల ప్రతినిధి జూలై 20 (విజన్ ఆంధ్ర ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో సారపాక మేజర్ గ్రామ పంచాయతీలో నాలుగో వార్డ్ లో అంగన్వాడి కేంద్రం మరియు పి హెచ్ సి ఏర్పాటు చేయాలని నాలుగో వార్డ్ వారు కోరుతున్నారు గౌరవ సర్పంచ్ గారు మేజర్ గ్రామ పంచాయతీ సారపాక మరియు ఐ.టి.సి. పి.ఎస్.పి.డి. యాజమాన్యం వారికి

సారపాక గ్రామ పంచాయతీ 4వ వార్డులో ఉన్న పాత బావిని పూడ్చివేసి,ఆ స్థలంలో అంగన్‌వాడీ కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రా.ఆ.కే.) ఏర్పాటు చేయవలెనని వినతి

మేము సారపాక గ్రామ పంచాయతీ 4వ వార్డు నివాసులము మా ప్రాంతంలో పాలకేంద్రం ఎదురుగా టవర్ పక్కన సుమారు 45 సంవత్సరాల క్రితం ఐ.టి.సి.--పి.ఎస్.పి.డి. వారు నిర్మించిన తాగునీటి బావి ప్రస్తుతం వాడకంలో లేకపోవడంతో అందులో వర్షపు నీరు నిల్వ ఉంటోంది దీనివల్ల దోమలు అధికంగా పెరిగి ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు అందువల్ల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ పాత బావిని పూర్తిగా పూడ్చివేసి ఆ స్థలంలో ఒక అంగన్‌వాడీ కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం (ప్రా.ఆ.కే.) ఏర్పాటు చేయవలసిందిగా వినయపూర్వకంగా కోరుతున్నాము

ఈ సమస్యను అత్యవసరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుని మా ప్రాంత ప్రజలకు న్యాయం చేయగలరని ఆశిస్తున్నాము

సారపాక గ్రామ పంచాయతీ 4వ వార్డు ప్రజలు

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ప్రజల భద్రతే తొలి ప్రాధాన్యం

## విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, జూలై 20 (విజన్ ఆంధ్ర) : ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని. ప్రతి వార్డులో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీలో ఇండ్ల మధ్య ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల స్థానికులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలు ఎమ్మెల్యే కాలే యాదయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ శాఖ అధికారులతో సోమవారం సమస్యపై సమగ్రంగా చర్చించారు. ప్రజల భద్రతకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే చొరవతో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధికి మొత్తం 19 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. వాటిలో ఇప్పటికే 10 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాట్లు పూర్తికాగా, మిగిలిన 9 ట్రాన్స్‌ఫార్మర్లను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... విద్యుత్ సమస్యలు ప్రజలకు ఇబ్బందిగా మారకుండా అవసరమైన చోట్ల మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తామని, ప్రతి వార్డులో ప్రజల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. తమ సమస్యను వెంటనే గుర్తించి, ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు, పనుల వేగవంతానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్, బండారి శైలజఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, మంగలి కళ్యాణియాదగిరి, ముదవత్ కృష్ణనాయక్, నాయకులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, మద్దెల చింటూ, మల్లారి మల్లారెడ్డి, సుశాంత్, అజీజ్ (లియాఖత్), జంగనొళ్ళ హరికృష్ణ, చాకలి శ్రీనివాస్, అత్తెల్లి రవీందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పొట్ట దయాకర్, వడ్ల శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ కుంకుమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు

హనుమకొండ జిల్లా (పరకాల విజన్ ఆంధ్ర జూలై 20)ు పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వరాలయంలో వారాహి దేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన సామూహిక శ్రీ అనఘాష్టమి వ్రతం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అంతకముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.



## కన్నాల భూకబ్జాలపై ఎమ్మార్వోకు జేఏసీ వినతి



బెల్లంపల్లి, జూలై 20 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ శివారులో ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి రక్షించి, భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని విప్లవ కార్మిక సంఘాల జేఏసీ కోరింది. సోమవారం స్థానిక తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేసారు. కన్నాల శివారులోని సర్వే నంబర్లు 60, 112, 114, 142, 143లో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూములు భూమాఫియా, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జాలకు గురవుతున్నాయని జేఏసీ నాయకులు ఆరోపించారు. ఎర్రకుంట చెరువు, నేమిలగుట్ట ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఆక్రమణలు, అనుమతులు లేని తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, గతంలో చేసిన ఫిర్యాదులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్య పరిష్కారంలో జాప్యం జరిగితే జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీ. మణిరాం సింగ్, అంబాల మహేందర్, ఎం. పోశమల్లు, గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాటకే విలువ లేదా?

## గుండాలలో బెల్ట్ షాపులపై సర్పంచ్ మౌనం!

**- ప్రజల వినతిని, ఎమ్మెల్యే ఆదేశాన్నీ పట్టించుకోలేదంటూ స్థానికుల్లో అసహనం**





గుండాల, జూలై 20 (విజన్ ఆంధ్ర): గుండాల గ్రామంలో బెల్ట్ షాపుల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులను మూసివేయాలని ప్రజలు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గత నెల జూన్ 16న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలేరు ఎమ్మెల్యేకు గ్రామస్తులు బెల్ట్ షాపుల నిర్మూలనపై వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, స్థానిక ఎస్సైతో పాటు గ్రామ సర్పంచ్‌తో మాట్లాడి రెండు రోజుల్లో బెల్ట్ షాపులను మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు అక్కడే ప్రకటించారు. ఎమ్మెల్యే ఆదేశాలు వెలువడి నెల రోజులు గడిచినా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఎమ్మెల్యే చెప్పినా సర్పంచ్ పట్టించుకోవడం లేదంటే ప్రజల మాటకు ఇంకెంత విలువ ఉంటుంది?" అంటూ ప్రశ్నిస్తున్నారు.

గ్రామంలో బెల్ట్ షాపులు యథావిధిగా కొనసాగుతుండటంతో యువత, మహిళలు, పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శాంతిభద్రతలు, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై బెల్ట్ షాపుల ప్రభావం పడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు.

ప్రజల డిమాండ్‌కు మద్దతుగా స్వయంగా ఎమ్మెల్యే స్పందించినా అమలు జరగకపోవడం స్థానిక పాలనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఎమ్మెల్యే మాటలను కూడా లెక్కచేయని పరిస్థితి ఎందుకు ఏర్పడిందని గ్రామస్థులు నిలదీస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ ప్రజల అభ్యర్థనను గౌరవించి గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

"వినతులు ఇచ్చినా ఫలితం శూన్యం... బెల్టు షాపులపై అధికారుల నిర్లక్ష్యం?

అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

అక్రమ మద్యం విక్రయాల వల్ల మహిళలు, యువత, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించినా స్పందన లేకపోవడం పట్ల గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బెల్టు షాపులను సహించబోమని స్పష్టంగా హెచ్చరించినా, క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. ప్రజల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నా, అధికారులు మౌనం వీడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి

ప్రజల డిమాండ్:

బెల్టు షాపులపై తక్షణమే దాడులు నిర్వహించి, అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.